# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 315, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 27 - జనవరి - 2025


## గిఫ్ట్ కార్డ్ మోసాలు... అమెజాన్ కు ఆర్బీఐ రూల్స్ గుర్తు చేసిన పవన్!



అమెజాన్ వంటి సంస్థలు జారీ చేస్తున్న గిఫ్ట్ కార్డుల్లో లెక్కనేనన్ని మోసాలు జరుగుతున్నాయనే చర్చ ఎప్పటి నుంచో వినిపిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఎవరిని ఎలా సంప్రదించాలనే విషయంపై కొంతమందికి క్లారిటీ ఉన్నా.. సదరు సంస్థల నుంచి సరైన సమాధానలు వస్తాయనే విషయంపై మాత్రం ఎలాంటి గ్యారెంటీ లేదని అంటుంటారు. / ఈ వ్యవహారాలపై మిగతా..2లో

## ట్రంప్ కన్నెర్ర- చక్రబంధంలో బంగ్లాదేశ్..!!




ఢిల్లీ : : పొరుగు దేశం బంగ్లాదేశ్- హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు, గృహ దహనాలు, అఘాయిత్యాలు, ఆకృత్యాల తో అట్టుడికి పోతోంది. రోజుల తరబడి ఇవి కొన సాగుతూ వస్తోన్నాయి. భారత్ సహా ఇతర దేశాలు బంగ్లాదేశ్ ప్రభుత వ్ంపై అన్ని రకాలుగా ఒత్తిళ్లు తీసు కొస్తోన్న ప్పటికీ- దీనికి మాత్రం బ్రేకులు పడట్లేదు.

## పన్నుల బారి నుంచి మనల్ని మనం కాపాడుకుందాం



న్యూఢిల్లీ : : పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి ప్రతాక స్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల సమరానికి సమాయాత్తం అయ్యాయి. హెూరా హెూరీగా ప్రచారాన్ని సాగిస్తో న్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. అదే నెల 8వ తేదీన ఓట్లను లెక్కిస్తారు.

## వన్ నేషన్- వన్ ఎలక్షన్‌పై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీలక వ్యాఖ్యలు...




న్యూఢిల్లీ : వన్ నేషన్- వన్ ఎలక్షన్.. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం జమిలి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.. జమిలి ఎన్నికల బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పాటైంది.. జమిలి ఎన్నికల బిల్లు రాజ్యాంగ విరుద్దమని ప్రతిపక్షం వాదిస్తుండగా.. జమిలితో ఎన్నో ప్రయోజనాలున్నాయని కేంద్రం చెబుతోంది.. ఈ తరుణంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక వల్ల భారత్‌కు ఎంతో మేలు జరుగుతుందని మిగతా..2లో

## ఢిల్లీలో హంగ్...పార్టీలకు ఖంగ్ ?




ఢిల్లీ : మరో పది రోజులలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం డెబ్బై స్థానాలు ఉండే శాసనసభకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగుతోంది. అదే నెల 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. ఈసారి ఢిల్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. / అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీల మధ్య హెూరాహెూరీగా పోటీ నడుస్తోంది. మధ్యలో కాంగ్రెస్ కూడా చేరింది. ఆ పార్టీకి కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి బలం ఉంది. పదిహేనేళ్ళ పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ కి కొన్ని వర్గాలలో మిగతా..2లో

# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.. ఆకట్టుకున్న శకటాలు..

- ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు
- 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్చా' గీతాన్ని వాయించారు
- ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది
- 75వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళులు






ఢిల్లీ : దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్ , ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్ లో తొమ్మిది కిలోమీటర్ల మేర ఈ కవాతు కొనసాగింది.

# మనం ఎన్నుకున్న సర్పంచి గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది?: సీఎం రేవంత్ రెడ్డి

- నారాయణపేట జిల్లా కోస్గిలో సభ
- ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? అంటూ ఆగ్రహం
- విపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? అంటూ ప్రశ్న
- "గ్రామ సభల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం
- మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ

### రేవంత్ సర్కార్ ప్రజా పాలనలో మరో ముందడుగు పడింది




హైదరాబాద్ : నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? విపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచి గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? అంటూ కేసీఆర్ పై ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు మేలు చేయకపోగా... మిగతా..2లో

## నాగేశ్వర్ రెడ్డి మంచి హస్తవాసి ఉన్న డాక్టర్: జగన్



- పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం
- ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి పద్మ విభూషణ్
- శుభాకాంక్షలు తెలిపిన జగన్

అమరావతి : ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) వైద్య సంస్థ చైర్మన్, ప్రఖ్యాత వైద్య నిపుణుడు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించింది.

## గణతంత్ర పరేడ్‌ను వీక్షించిన ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతో



- అతిపెద్ద వేడుకలకు వచ్చిన ప్రపంచ నేతలు
- పరేడ్‌లో 352 మంది సభ్యుల ఇండోనేషియా బృందం కూడా కవాతు
- 75 ఏళ్ల తరువాత మహా పరేడ్‌కు హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు
- 1950లో తొలి వేడుకలు సుకర్ణో హాజరు

## ఐడెంటిఫికేషన్ పరేడ్ లో సరైన వ్యక్తినే గుర్తించాను: రఘురామ



- గత ప్రభుత్వ హయాంలో సీఐడీ కస్టడీలో రఘురామకు చిత్రహింసలు
- కామేపల్లి తులసిబాబుపై రఘురామ అనుమానం
- గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్
- రఘురామ ముందుకు తులసిబాబు, భారీ పర్సనాలిటీ ఉన్న కొందరు వ్యక్తులు
- నిందితుడ్ని గుర్తించానన్న రఘురామ

## పద్మ పురస్కారాల్లో కేంద్రం వివక్ష.. తెలంగాణ ప్రజలను అవమానించడమే




- పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం
- ఈమేరకు ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ రాశారు

హైదరాబాద్: పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు.

# మంత్రుల పనితీరుపై చంద్రబాబు ఆరా?

- స్థాయికి తగ్గ పనితీరు కనబరడం లేదని, జిల్లాల్లో పార్టీని ఏకతాటిపై నడపలేకపోతున్నారని చాలా మందిపై ఆరోపణలు ఉన్నాయి
- మంత్రులకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే వారిపై డేగలా నిఘా వేస్తుంటారు సీఎం
- ఈ విషయాన్ని క్యాబినెట్ భేటీలో ఆయా నేతలకు స్పష్టంగా తెలియజేశారు.
- రికార్డు మెజార్టీతో గెలిచిన కూటమి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేలా సమర్థంగా పనిచేయాల్సివుంది



అమరావతి : కూటమి ప్రభుత్వంలో మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల్లోనే కొందరిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థాయికి తగ్గ పనితీరు కనబరడం లేదని, జిల్లాల్లో పార్టీని ఏకతాటిపై నడపలేకపోతున్నారని చాలా మందిపై ఆరోపణలు ఉన్నాయి. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా కొందరి తీరుపై సంతృప్తికరంగా లేరని చెబుతున్నారు.

# వన్ నేషన్- వన్ ఎలక్షన్‌పై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కీలక వ్యాఖ్యలు...

మొదటి పేజి తరువాయి

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ఇది సుపరిపాలనకు కొత్త నిర్వచనాన్ని ఇస్తుందన్నారు. పాలనలో సుస్థిరతతోపాటు విధానాల్లో అనిశ్చితిని తొలగించడానికి, వనరులు పక్కదోవ పట్టడాన్ని తగ్గించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారాలను తగ్గించడానికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ దోహదపడుతుందన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శనివారం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. గత 75 ఏళ్లలో దేశం సాధించిన పురోగతిని ముర్ము ప్రస్తావించారు. సుసంపన్న, సమ్మిళిత భారత్ సాకారానికి పౌరులందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచ ఆర్థిక ధోరణులను ప్రభావితం చేస్తుందని ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ప్రపంచంలోనే కీలక ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని.. వివరించారు.. సరిహద్దులను కాపాడుతున్న సైనికుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఇటీవల భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అంతరిక్ష రంగంలో పెద్ద ఎత్తున దూసుకుపోతోందని అన్నారు. వాతావరణ మార్పులు.. ప్రపంచ ముప్పును ఎదుర్కొనేందుకు కృషి చేయాలని రాష్ట్రపతి పౌరులకు పిలుపునిచ్చారు. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం నిలకడగా ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకున్నదని, 2020లో 48వ స్థానం ఉండగా.. దాని నుంచి 2024లో 39వ స్థానానికి చేరుకుందని ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాలని ముర్ము సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని పునరుద్ధరించడానికి, ప్రపంచ దేశాల్లో తన హోదాను తిరిగి సాధించడానికి భారత్ ఈ 75 ఏళ్లలో కృషి చేసిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ సభలో విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం లభించింది. 15 మంది మహిళా సభ్యులు అందులో ఉన్నారని తెలిపారు. దేశ ప్రజాస్వామ్య కార్యాచరణను తీర్చిదిద్దడంలో వారు కీలక పాత్ర పోషించారన్నారు.

# ఢిల్లీలో హంగ్... పార్టీలకు ఖంగ్ ?

మొదటి పేజి తరువాయి

బలమైన ఓటు బ్యాంక్ ఉంది. దాంతో కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గాలలో త్రిముఖ పోరు సాగుతోంది. కాంగ్రెస్ ఈ భీకరమైన పోరులో గెలుస్తుందా అంటే ఏమో తెలియదు కానీ ఆ పార్టీ ఓట్లు గణనీయంగా పట్టుకుని పోతే అది అంతిమంగా ఆప్ అధికారానికి చేటు తెస్తుంది అని అంటున్నారు. ఇక బీజేపీ విషయం తీసుకుంటే 2020 అసెంబ్లీ ఎన్నికల కంటే కూడా ఈసారి బలాన్ని బాగా పెంచుకుంది. డబుల్ ఇంజన్ సర్కార్ అన్న ప్రచారం ఈసారి ఢిల్లీ వీధులలో మారు మోగుతోంది. దాంతో గతం కంటే బీజేపీకి ఎక్కువ ఆదరణ దక్కుతోంది. అయితే అది అధికారం దక్కించుకునేటంతగా ఉంటుందా అన్నది చర్చగా ఉంది. విజయసాయి రాజీనామాపై డైలమాలో వైసీపీ ఇక ఆప్ గత పన్నెండేళ్ళుగా నాన్ స్టాప్ గా అధికారంలో ఉంది. ఆ పార్టీ విషయంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని అంటున్నారు ఈసారి ఆప్ కి బదులుగా బీజేపీని ఎన్నుకోవాలని భావిస్తున్న వర్గాలు పెరిగాయని చెబుతున్నారు. కేజ్రీవాల్ క్రేజ్ కూడా గతంతో పోలిస్తే తగ్గుతోంది. ఆప్ లో కూడా వర్గ పోరు అధికార పార్టీలో ఉండాల్సిన జాడ్యాలు అన్నీ కూడా కలగలిసి చీపురు పార్టీకి కొత్త భారాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు. అయితే గతంలో దక్కిన 60కి పైగా సీట్లు ఈసారి దక్కకపోయినా సగానికి సగం అయినా ఆప్ కి వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. అదే కనుక జరిగితే మాత్రం ఢిల్లీలో మ్యాజిక్ ఫిగర్ అయిన 36 సీట్లు ఏ పార్టీకి దక్కే సూచనలు ఉండవని అంటున్నారు. అపుడు హంగ్ రావచ్చు అని చెబుతున్నారు. కొన్ని సర్వేలు కూడా ఇదే విషయం చెబుతున్నాయి. అయితే ఆప్ కి ఏ ముప్పయి సీట్లో దక్కి కాంగ్రెస్ కి ఆరేడు సీట్లు దక్కినా ఆప్ కాంగ్రెస్ కలసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు అని అంటున్నారు. అదే సమయంలో బీజేపీకి మాత్రం హంగ్ వస్తే ఆ చాన్స్ అసలు ఉండదని అంటున్నారు. బీజేపీ కచ్చితంగా 36 సీట్లకు పైగా తెచ్చుకుంటేనే అధికార పీఠం ఎక్కగలదు. మరి కాంగ్రెస్ ఇక్కడ రాజకీయం మార్చడానికి తగిన భూమికను పోషిస్తోంది. కాంగ్రెస్ తాను బలపడి కొన్ని సీట్లు సాధిస్తే అది ఆప్ కి సహాయంగా ఎన్నికల తరువాత మారవచ్చు. అలా కాకుండా తాను గెలవకుండా ఓట్లు భారీగా చీలిస్తే మాత్రం అది బీజేపీకి ప్లస్ అవుతుంది. అపుడు ఆప్ అధికారానికి దూరం అవుతుంది అని అంవిధంటున్నారు. ఈ గా ఢిల్లీ రాజకీయ సమీకరణలు ఉన్న నేపథ్యంలో హంగ్ వస్తే ఎవరు ఖంగు తింటారో అన్నది చర్చగా ఉంది.

# గిఫ్ట్ కార్డ్ మోసాలు... అమెజాన్ కు ఆర్బీఐ రూల్స్ గుర్తు చేసిన పవన్!

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే చాలా మందికి స్వానుభవాలు ఉన్నాయని చెబుతున్నారు. ముందుగానే రుసుము చెల్లించి గిఫ్ట్ కార్డులు తీసుకుని, గడువు తేదీలోగా సదరు కార్డులను వినియోగించుకోకపోతే ఇక అందులోని సొమ్ము మొత్తం హుష్ కాకి అయిపోతుంటుంది. దీనిపై బాధితుడు చెప్పేది వారికి అర్థం అయినా, కాకపోయినా.. ఒకటే టైపులో కంప్యూటర్ జనరేటెడ్ సమాధానాలు వస్తుంటాయని చెబుతారు. దీంతో.. చాలా మంది వినియోగదారులు బీపీలు తెచ్చుకుని టెన్షన్ పడుతుంటారు.. కోపపడినా ప్రయోజనం లేదని వారిలో వారే నలిగిపోతుంటారు! ఇలాంటి వ్యవహారాలు ఈ-కామర్స్ వినియోగదారులకు నిత్యకృత్యం అనే మాటలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ తరహా మోసాలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. అవును.. ఇటీవల కాలంలో గిఫ్ట్ కార్డుల్లో జరుగుతున్న మోసాల విషయాన్ని పలువురు పవన్ దృష్టికి తీసుకొచ్చారట. దీంతో... గతంలో తన కార్యాలయం కూడా ఈ తరహా ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని పవన్ గుర్తుచేసుకున్నారని అంటున్నారు. తమ కార్యాలయాలకు సంబంధించిన గిఫ్ట్ కార్డుల్లోని బ్యాలెన్స్ మాయమైన విషయన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారని చెబుతున్నారు. విజయసాయి రాజీనామాపై డైలమాలో వైసీపీ ఈ నేపథంలో.. ఈ వ్యవహారంపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఇందులో భాగంగా... ప్రీపెయిడ్ పేమెంట్ ఇనిస్టిట్యూషన్స్ (పీపీఐ)లు ఇకపై నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని.. ఒక వేళ గిఫ్ట్ కార్డుల్లోని మొత్తాలను వినియోగదారులు గడువు తేదీలోగా వినియోగించుకోకపోయినా ఆయా మొత్తాలను పీపీఐలు మాయం చేయడానికి వీలు లేదని పవన్ తెలిపారు. ఈ విషయంలో ఈ-కామర్స్ సంస్థలన్నీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని పవన్ స్పష్టం చేశారు. గడువు లోగా సదరు వినియోగదారుడు ఆ కార్డులను వినియోగించుకోని పక్షంలో.. ఆ మొత్తాలను తిరిగి వారి వారి అకౌంట్స్ లో జమచేయాల్సి ఉంటుందని పవన్ సూచించారు. ఈ మేరకు 'ఎక్స్' లో పోస్ట్ పెట్టారు.

# ట్రంప్ కన్నెర్ర- చక్రబంధంలో బంగ్లాదేశ్..!!

మొదటి పేజి తరువాయి

గత ఏడాది ఆగస్టు 5వ తేదీన ప్రధానమంత్రి షేక్ హసీనా సారథ్యంలోని ప్రభుత్వం కుప్పకూలిన విషయం తెలిసిందే. అప్పటి నుంచీ బంగ్లాదేశ్‌లో అమానుష ఘటనలు చోటు చేసుకుంటూ వస్తోన్నాయి. ప్రత్యేకించి- హిందువులపై విపరీతంగా దాడులు సాగుతున్నాయి. దోపిడీలు, గృహ దహనాలు నిత్యకృత్యం అయ్యాయి. హిందువులతో పాటు ఇతర మైనారిటీలపై ఇస్లామిక్ మతఛాందసవాదులు విరుచుకుపడుతున్నారు. హైందవ ఆలయాలను ధ్వంసం చేయడం, భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న విగ్రహాలను పగులగొట్టడం, మంటల్లో పడేయడం, తగులబెట్టడం రోజువారీ కార్యక్రమంగా మారింది. మహ్మద్ యూనుస్ సారథ్యంలో మధ్యంతర ప్రభుత్వం అక్కడ ఏర్పడినప్పటికీ ఎలాంటి ఫలితమూ ఉండట్లేదు. ఇస్కాన్ ప్రతినిధి, బంగ్లాదేశ్ సమ్మిళిత్ సనాతన్ జాగరణ్ జోటె నాయకుడు చిన్మయ్ కృష్ణ దాస్‌ను అరెస్ట్ చేయడం దీనికి పరాకాష్ఠగా మారింది. తమ దేశ జాతీయ పతాకాన్ని అవమానపరిచారనే కారణంతో గత ఏడాది నవంబర్ 25వ తేదీన ఆయన అరెస్ట్ అయ్యారు. ఢాకా చిత్తోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చితిని దృష్టిలో పెట్టుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరికొత్త నిర్ణయాన్ని తీసుకున్నారు. ఆ దేశానికి అందించే అన్ని రకాల సహాయ సహకారాలను నిలిపివేస్తోన్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది వైట్‌హౌస్. వర్క్ ఆర్డర్లు సహా అన్ని రకాల కార్యకలాపాలనూ నిలిపివేస్తోన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఆఫీస్ ఆఫ్ అక్విజిషన్ అండ్ అసిస్టెన్స్ డైరెక్టర్ బ్రియాన్ ఆరోన్ ఓ ప్రకటన విడుదల చేశారు. కాంట్రాక్టులు, టాస్క్ ఆర్డర్లు, గ్రాంట్లు, కోఆపరేటివ్ అగ్రిమెంట్లు, అక్విజిషన్లు, అసిస్టెన్స్.. అన్నింటినీ వెంటనే నిలిపివేయాలంటూ యూఎస్ ఎయిడ్ ఇంప్లిమెంటింగ్ భాగస్వామ్యులకు లేఖ రాశారు. లిఖితపూరకంగా తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకూ ఎలాంటి సహాయ సహకారాలు, వర్క్ ఆర్డర్లు, కాంట్రాక్టులు, ఆతర ఆర్థికపరమైన వ్యవహారాలను పునరుద్ధరించవద్దని ఆదేశించారు. బంగ్లాదేశ్‌తో కొనసాగుతూ వస్తోన్న దౌత్య సంబంధాలు మాత్రం యధాతథంగా కొనసాగే అవకాశాలు లేకపోలేదు.

# నాగేశ్వర్ రెడ్డి మంచి హస్తవాసి ఉన్న డాక్టర్: జగన్

మొదటి పేజి తరువాయి

దీనిపై ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "విఖ్యాత వైద్యుడు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గ్యాస్ట్రో ఎంటరాలజీ రంగంలో చేసిన పరిశోధనలు వైద్య రంగంలో గొప్పగా నిలిచిపోతాయి. ఆయన మంచి హస్తవాసి ఉన్న వైద్యుడు. రోగులకు ఆత్మీయతను పంచడమే కాకుండా, వారు కోలుకుని మామూలు మనుషులు అయ్యేందుకు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే గొప్ప మనసు ఆయన సొంతం. కొత్త కొత్త జబ్బులకు చికిత్స అందించడంలో నాగేశ్వర్ రెడ్డి సేవలు విశేషమైనవి. అత్యాధునిక వైద్య పద్ధతులు, చికిత్సా విధానాలను తెలంగాణ, ఏపీ సహా దేశమంతా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అటువంటి డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని దేశం గొప్పగా గౌరవించుకోవడం తెలుగు వారందరికీ గర్వకారణం" అని జగన్ వివరించారు.

పద్మ పురస్కారాలకు ఎంపికైన తెలుగువారందరికీ శుభాకాంక్షలు

ఇక, ఇతర పద్మ పురస్కారాలకు ఎంపికైన తెలుగు వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నానని జగన్ మరో ట్వీట్ లో వెల్లడించారు. నందమూరి బాలకృష్ణ (కళలు), మంద కృష్ణ మాదిగ (ప్రజా వ్యవహారాలు), మాడుగుల నాగఫణి శర్మ (కళలు), కేఎల్ కృష్ణ (విద్య, సాహిత్యం), మిరియాల అప్పారావు (కళలు), వాదిరాజు రాఘవేంద్రాచారి పంచముఖి (విద్య, సాహిత్యం) తదితరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

# మనం ఎన్నుకున్న సర్పంచి గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది?: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




మేం ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. "మన ప్రజలకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకురావాలని ప్రయత్నించాను. కానీ, మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరుడు ప్రజా సేవ చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు... ఏం పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబం లాగా... సోదరులు, బంధువులు అందరికీ పదవులు ఇస్తేనే మంచిదా? కేసీఆర్ లాగా కుటుంబంలో అందరికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు నేను. కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారు" అని విమర్శనాస్త్రాలు సంధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన వారందరికీ తాము రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. "గ్రామ సభల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫాంహౌస్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ప్రజల వద్దకే పాలన వచ్చింది. ఎమ్మెల్యేలు, అధికారుల ప్రజల వద్దకే వెళుతున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది. పేదలంతా ఎక్కడున్నా రేషన్ కార్డు తీసుకోవాలి. మా ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ వెనుకంజ వేయదు. నాడు తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ చెప్పారు... ఇచ్చారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్... పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేకపోయింది. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా, ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది" అని వివరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణ పేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ప్రజాపాలన నాలుగు కొత్త పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు సీఎం రేవంత్. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ పేదలకు రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో 40 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్టు ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు కోసం అధికారులను ప్రజల దగ్గరకు పంపిస్తుంటే కొందరు చిల్లర పంచాయితీలు చేస్తున్నారని మండిపడ్డారు రేవంత్ రెడ్డి. ఈ విషయాలను ప్రజలు గ్రహించాలని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను ఏమనాలని అన్నారు సీఎం రేవంత్. ఆయనకు ప్రజల పట్ల బాధ్యత లేదా అని ప్రశ్నించారు. గత పదేళ్ళలో రాష్ట్ర ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్న సీఎం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలనను అమలు చేసి తీరుతామన్నారు. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు సీఎం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉందన్న సీఎం. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసిందన్నారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. తాను రాష్ట్రం నలుమూలలు తిరిగినా.. కొడంగల్ ప్రజలకు అండగా తన సోదరుడు తిరుపతి రెడ్డి ఉంటారన్నారు సీఎం రేవంత్. కేసీఆర్ కుటుంబసభ్యుల్లా తమకు పదవులు అవసరం లేదన్నారు. పదవులు లేకపోయినా.. తాము ప్రజలకు సేవ చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన నాలుగు కొత్త పథకాలకు సంబంధించిన కార్యక్రమం మార్చి 31వరకు కొనసాగుతుందని సీఎం రేవంత్ తెలిపారు. అర్హులైన వాళ్లందరికీ పథకాలు అందిస్తామని స్పష్టం చేశారు.

# పన్నుల బారి నుంచి మనల్ని మనం కాపాడుకుందాం

మొదటి పేజి తరువాయి

ఈ నెల 10వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. నామినేషన్ల పర్వం సైతం ముగిసింది. మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ముఖ్యమంత్రి ఆతిషి సహా 96 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇదివరకే తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఈ ఎన్నికల బరిలో దిగారు. కల్కాజీ నుంచి ఆతిషి పోటీలో ఉన్నారు. అల్కా లంబా, పూజా బల్యాన్, రేఖా గుప్తా, పూనం శర్మ.. వంటి వివిధ పార్టీల మహిళ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. మరోసారి కేంద్ర బడ్జెట్ అంశాన్ని ప్రస్తావించారు. గతంలోనూ ఆయన బడ్జెట్‌పై కేంద్రాన్ని నిలదీసిన విషయం తెలిసిందే. సంవత్సరానికి 10 లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్న మధ్య తరగతి ప్రజలు లెక్కలేనని పన్నులను చెల్లించాల్సి వస్తోందని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. బడ్జెట్ సమర్పణ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో ఇదే విషయంపై మరోసారి మాట్లాడారు కేజ్రీవాల్. ఢిల్లీని రక్షించుకోవడానికి ఈ ఎన్నికలను ఒక ఆయుధంగా ఉపయోగంచుకోవాల్సిన అవసరం ఉందంటూ తాను గతంలో చెప్పానన, కేంద్రం ఇష్టారాజ్యంగా విధిస్తోన్న పన్నుల వల్ల ఇప్పుడు దేశ రాజధానిని మాత్రమే కాకుండా యావత్ దేశాన్నే కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. తన కడుపు నింపుకోవడానికి ఓ పేదవాడు ఏ నిత్యావసర వస్తువును కొన్నా.. దానికి పన్నును చెల్లించాల్సిన దుస్థితి ఈ దేశంలో నెలకొని ఉందని కేజ్రీవాల్ చెప్పారు. పన్నుల రూపంలో కేంద్రం వసూలు చేస్తోన్న లక్ష కోట్లకు పైగా నిధులు ఏమౌతున్నాయని నిలదీశారు. పన్నుల రూపేణా అందే నిధుల కేటాయింపులో కేంద్రంలో అధికారంలో ఉండే ఏ ప్రభుత్వమైనా సాధారణంగా విద్య, వైద్యం, విద్యుత్, మంచినీటి సౌకర్యం.. వంటి మౌలిక సదుపాయాలపై ఖర్చు చేస్తుంటుందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మాత్రం తనకు అత్యంత నమ్మకస్తులైన పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు రుణాలను చెల్లించడానికి ఖర్చు పెడుతోందని అన్నారు. ఆ రుణాలను కేంద్రమే మాఫీ చేస్తుంటుందని గుర్తు చేశారు. ఇవి.. ఆప్- బీజేపీ మధ్య జరుగుతున్న ఎన్నికలు కాదని, రెండు సిద్ధాంతాల మధ్య ఏర్పడిన పోరాటమని అభివర్ణించారు కేజ్రీవాల్. ఎవరిని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 5వ తేదీన జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

# గణతంత్ర పరేడ్‌ను వీక్షించిన ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతో

న్యూఢిల్లీ : ఇండోనేషియన్ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆదివారం ఢిల్లీలోని ఘనమైన కర్తవ్య పథ్‌లో భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తిలకించారు. గడచిన ఏడు దశాబ్దాల్లో దేశంలో భారీ ఉత్సవానికి ఆయనతో పాటు కొంత మంది ప్రపంచ నేతలు హాజరయ్యారు. ఇండోనేషియా తొలి అధ్యక్షుడు సుకర్ణో తరువాత 75 ఏళ్లకు ఈ భారీ పరేడ్‌కు సుబియాంతో హాజరయ్యారు. సుకర్ణో 1950లో భారత తొలి గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సుబియాంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, కొంత మంది ఇతర ప్రముఖులతో పాటు దేశ రాజధానిలో కీలకమైన కర్తవ్య పథ్‌లో మహోన్నత మిలిటరీ పరేడ్‌ను, సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు.ఇండోనేషియా విదేశాంగ శాఖ మాజీ మంత్రి సుబియాంతో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన నాలుగవ ఇండోనేషియా అధ్యక్షుడు. ఆరుగురు క్యాబినెట్ మంత్రులు, సీనియర్ అధికారులు, అతిపెద్ద వాణిజ్య బృందంతో కలసి ఇండోనేషియా అధ్యక్షుడు నాలుగు రోజుల అధికార పర్యటనపై గురువారం రాత్రి భారత్‌కు చేరుకున్నారు. ఇండోనేషియా నుంచి 352 మంది సభ్యుల కవాతు, బ్యాండ్ బృందం కూడా గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్నది. విదేశాల్లో ఒక జాతీయ దినోత్సవ పరేడ్‌లో ఒక ఇండోనేషియా బృందం పాల్గొనడం ఇదే ప్రథమం. భారత్‌కు బయలుదేరే ముందు జకార్తాలో ఇండోనేషియన్ మిలిటరీ బృందం రిహార్సల్స్‌లో సుబియాంతో ప్రత్యేక ఆసక్తి కనబరచినట్లు తెలుస్తోంది. సుబియాంతో శనివారం ప్రధాని మోడీతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు.ఉభయ దేశాల మధ్య రక్షణ సహకారం విస్తరణపై దృష్టితో ఆ చర్చలు సాగాయి. కాగా, పరేడ్‌లో భారత్ తన సైనిక పటిమను ప్రదర్శించింది. దిగ్గజ కవాతు బృందాలు, క్షిపణులు, దేశీయ ఆయుధ వ్యవస్థలను పరేడ్‌లో ప్రదర్శించడమైంది. ప్రతి సంవత్సరం భారత్ తన గణతంత్ర దినోత్సవ వేడుకులు ప్రపంచ నేతలను ఆహ్వానిస్తుంటుంది. నిరుడు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథి కాగా, 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్ సిసి ఆ పరేడ్‌కు హాజరయ్యారు. కొవిడ్ 19 మహమ్మారి దృష్ట్యా 2021, 2022 సంవత్సరాల్లో గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథి ఎవరూ లేరు.

# ఐడెంటిఫికేషన్ పరేడ్ లో సరైన వ్యక్తినే గుర్తించాను: రఘురామ

ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును గత ప్రభుత్వ హయాంలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులసిబాబును పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. తులసిబాబును గుంటూరు కోర్టు మూడ్రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. అయితే, తులసిబాబు తానే తప్పు చేయలేదని చెబుతుండడంతో, నిందితుడ్ని గుర్తించేందుకు నేడు గుంటూరులో ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియకు రఘురామకృష్ణరాజు స్వయంగా హాజరయ్యారు. తన ముందు ప్రవేశపెట్టిన కొందరు వ్యక్తుల్లో ఆయన నిందితుడ్ని గుర్తించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్ పూర్తయిందని వెల్లడించారు. జిల్లా జడ్జి సమక్షంలో నిందితుడ్ని గుర్తించానని తెలిపారు. ఈ పరేడ్ లో తన ముందు ఏడుగురిని ప్రవేశపెట్టారని, వారిలో... ఆ రోజు నా ఛాతీపై కూర్చున్న వ్యక్తిని గుర్తించానని రఘురామ స్పష్టం చేశారు. సుమారు గంటపాటు ఈ పరేడ్ జరిగిందని, న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇచ్చానని వివరించారు. సరైన వ్యక్తినే గుర్తించానని భావిస్తున్నానని చెప్పారు. "నేను గుర్తించిన వ్యక్తి (తులసిబాబు)చరిత్ర గుడివాడ వాళ్లకే కాదు, పక్కనున్న ప్రకాశం జిల్లా వాళ్లకు కూడా తెలుసు. అప్పట్లో సీఐడీ చీఫ్ గా ఉన్న సునీల్ కుమార్ రూమ్ లోకి వెళ్లాలంటే ఎవరైనా పర్మిషన్ తీసుకుని వెళ్లాలి... కానీ, ఇతడు డైరెక్ట్ గా డోర్ తీసుకుని వెళ్లేవాడు! సునీల్ కుమార్ రూమ్ లోకి ఇతడు ఎంటరైతే, అప్పటికే లోపల ఎవరైనా ఆఫీసర్లు ఉంటే వారు బయటికి వచ్చేయాలి... ఇతను వెయిటింగ్ కూడా చేసేవాడు కాదు... అత్యంత ఆత్మీయుడని సీఐడీ ఆఫీసంతా అనుకోవడం, నాకు చెప్పడం జరిగింది. పైగా, ఇతడ్ని లీగల్ అడ్వైజర్ గా కూడా తీసుకున్నట్టు పేపర్లో కూడా వచ్చింది. అతడు దరఖాస్తు చేసుకున్నాడట... మరి సునీల్ కుమార్ ఇతడి క్వాలిఫికేషన్ చూశాడో, ఇతడి పర్సనాలిటీ నచ్చిందో కానీ సెలెక్ట్ చేశాడు" అని వివరించారు. కాగా, తులసిబాబుతో పాటు అదే ఎత్తు, అదే బరువుతో ఉండే కొందరు వ్యక్తులను ఈ ఐడెంటిఫికేషన్ పరేడ్ లో రఘురామ ముందుకు తీసుకువచ్చినట్టు తెలుస్తోంది. 2021లో తనను సీఐడీ అదుపులోకి తీసుకున్నప్పుడు, తన ఛాతీపై వంద కిలోలకు పైగా బరువున్న వ్యక్తి కూర్చున్నాడని కొందరు చెప్పారని, ఆ వ్యక్తిని తాను కామేపల్లి తులసిబాబు అని భావిస్తున్నానని రఘురామ పోలీసులకు తెలిపారు. తులసిబాబును గుర్తించేందుకు ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేయాలంటూ రఘురామ... ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ కు లేఖ రాశారు. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా జైలులో ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేశారు.

# పద్మ పురస్కారాల్లో కేంద్రం వివక్ష.. తెలంగాణ ప్రజలను అవమానించడమే

మొదటి పేజి తరువాయి

గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు వంటి ప్రముఖులకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వారిని పరిగణనలోకి తీసుకోకపోవడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమేనని చెప్పారు. 139 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం తెలంగాణకు కనీసం ఐదు అవార్డులు కూడా ఇవ్వలేదన్నారు. ఈమేరకు ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ రాశారు. కాగా, శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో తెలంగాణ నుంచి డాక్టర్ డీ.నాగేశ్వర్ రెడ్డి, మందకృష్ణ మాదిగ మాత్రమే ఉన్నారు.

వారికి అభినందనలు..

పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ పురస్కారాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి ఎంపికైన ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ డీ. నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, సినిమా రంగంలో తనదైన ముద్ర వేసిన నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్, ప్రజా వ్యవహారాల విభాగంలో మంద కృష్ణ మాదిగకు, కళలు, సాహిత్యం, విద్యా విభాగాల్లో కేఎల్.కృష్ణ, మాడుగుల నాగఫణిశర్మ, దివంగత మిర్యాల అప్పారావు, రాఘవేంద్రాచార్య పంచముఖిలకు పద్మశ్రీ పురస్కారాలు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. తాము ఎంచుకున్న రంగంలో చేసిన కృషి.. అంకితభావమే వారిని దేశంలోని ఉన్నత పురస్కారాలకు ఎంపికయ్యేందుకు కారణమయ్యాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# మంత్రుల పనితీరుపై చంద్రబాబు ఆరా?

మొదటి పేజి తరువాయి

మంత్రివర్గ సమావేశాల్లో ఒకరిద్దరిపై సీఎం చూచాయగా చెప్పిచూశారు. ఇదే సమయంలో మొత్తం మంత్రివర్గంలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారో తెలుసుకునేందుకు రహస్యంగా సర్వే చేస్తున్నట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పనితీరు ఎప్పుడూ విలక్షణంగా ఉంటుంది. మంత్రులకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే వారిపై డేగలా నిఘా వేస్తుంటారు సీఎం. మంత్రుల పనితీరుపై ఎప్పటికప్పుడు రిపోర్టులు తెచ్చుకుంటూ ఇంకా మెరుగైన ఫలితాల సాధన కోసం సూచనలు చేస్తుంటారు. ఇందుకోసం ప్రభుత్వ సేవలపై తరుచుగా సర్వేలు చేయించడంతోపాటు ఇంటెలిజెన్స్, పార్టీ వర్గాల ద్వారా సమాచారం తెప్పించుకుంటుంటారు. అన్ని నివేదికలను భేరీజు వేసుకుని ప్రభుత్వంపై ఓ అంచనాకు వస్తుంటారు. ఈ క్రమంలోనే తనతో కలిసి పనిచేయడంలో వెనుకబడే మంత్రులు, ఎమ్మెల్యేలను అప్రమత్తం చేస్తుంటారు. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైంది. చంద్రబాబు గత ప్రభుత్వాలకు ప్రస్తుతానికి ఎంతో వ్యత్యాసం ఉంది. ఎన్నడూ లేనట్లు రికార్డు మెజార్టీతో గెలిచిన కూటమి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేలా సమర్థంగా పనిచేయాల్సివుంది. ఈ విషయంలో రాజీపడకుండా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన సహచరులను కోరుతున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తోపాటు ఒకరిద్దరు ఈ విషయంలో ముఖ్యమంత్రి అంచనాలకు తగ్గట్టు రాణిస్తుంటే, కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఎం భావిస్తున్నారు. ఈ విషయాన్ని క్యాబినెట్ భేటీలో ఆయా నేతలకు స్పష్టంగా తెలియజేశారు. ఈ నేపథ్యంలో మంత్రులు, వారి శాఖల్లో పురోగతి ఎలా ఉందనే విషయాన్ని కూలంకుషంగా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నట్లు సమాచారం ఇందుకోసం జులై నుంచి డిసెంబర్ మధ్య శాఖల వారీగా చేపట్టిన పనులు, దానివల్ల చేకూరిన ప్రయోజనంపై నివేదికలు తెప్పించుకోవాలని నిర్ణయించారని అంటున్నారు. వీటి ద్వారా ఆయాశాఖల పనితీరుపై ఓ అంచనాకు రావాలని, ఇంకా లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయలేకపోతున్న వారికి మరోసారి చెప్పి చూడాలని ముఖ్యమంత్రి ఆలోచనగా ఉందంటున్నారు. ఏదిఏమైనా ముఖ్యమంత్రి వైఖరిని గమనిస్తే మంత్రుల్లో సమర్థత చూపలేని వారిపై యాక్షన్ దగ్గరలోనే ఉందనిపిస్తోందని సమాచారం.

# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు.. ఆకట్టుకున్న శకటాలు..

మొదటి పేజి తరువాయి



వేడుకల్లో భాగంగా ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుబియాంతో ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం వారు సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్చా' గీతాన్ని వాయించారు. అనంతరం హెలికాప్టర్‌లు ఆకాశం నుంచి పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండోనేషియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం ఈ కవాతులో పాల్గొన్నది. మరో 190 మంది సభ్యుల బృంధం మార్చ్ నిర్వహించింది. లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ %ు-90 (దీష్ట్రవవంష్ట్రఘు) , దీపూ%-2 శరత్‌తోపాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్ సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో ఈ శకటాన్ని రూపొందించారు. 75వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళులు అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. స్మారకం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం కర్తవ్యపథ్‌కు వెళ్లారు.

# పట్టణ ప్రజలకు రుణపడి ఉంటా: శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి



శంకర్‌పల్లి (శుభోదయం న్యూస్) : పట్టణ ప్రజలకు రుణపడి ఉంటానని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పాలక మండలి చివరి రోజు పురపాలక సంఘం సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్, కోఆప్షన్ సభ్యులకు వీడ్కోలు పలికారు. చైర్ పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులందరూ సహకరించారని తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటానని పట్టణ ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు సంతోష్ రాథోడ్, సంధ్యారాణి అశోక్ కుమార్, గోపాల్, లక్ష్మమ్మరాంరెడ్డి, అశోక్, రాములు, చంద్రమౌళి, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్, వాణి ప్రకాష్, నూర్జహాబేగం, శ్వేతా పాండురంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు రజిని శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మహబూబ్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తుచేసుకొని కొనియాడారు. అంతేకాకుండా నేటి యువత చెడు అలవాట్లకు పోకుండా సరైన మార్గం ఎంచుకొని సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని రాబోయే రోజుల్లో నేటి యువతనే దేశానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి డి.జితేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కృష్ణయ్య, బోళ్ల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్,కుందారపు కొమురయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోహర్, ఏపీఎం జానీ, వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దూలం శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు రెబ్బ కుమారస్వామి, బోడిగే సుదర్శన్, దేశపాక కృష్ణ స్వామి, దంతూరి లక్ష్మయ్య, మార్క భగవంత, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి యాదయ్య, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పల్సం రాజు గౌడ్, లక్ష్మీనారాయణ, బత్తిని వరుణ్ గౌడ్, బత్తిని చిన్న నాగేష్ గౌడ్, కొండూరు సాయి గౌడ్ ,బుగ్గ ఉదయ్, ఓర్సుమనోజ్ ,మాసంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సమక్షంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్రం సాధించడంలో అనేక మంది బలిదానాల వలన మనకు స్వాతంత్రం సిద్ధించిందని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు,మండల ప్రజలకు రిపబ్లిక్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్లా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య,మాజీ ఎంపీటీసీలు కొమురయ్య,రాజు, నాయకులు గుండు దానయ్య,సహదేవ్ బోళ్లశ్రీను,కొండూరు సాయి,అరుణ్ శ్రీను సత్తిరెడ్డి,నరేందర్ కాసుల వెంకన్న, కాలనీ కమిటీ సభ్యులు కార్యదర్శి జిల్లా నరేందర్ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి జూకంటి ముత్యాలు వెలిమినేటి సుధాకర్ రెడ్డి నల్ల వెంకటరెడ్డి బుర్ర నరసింహ గోవు సుధాకర్ గట్టు నాగరాజు గంజి వెంకటేశం ఐటి పాముల ప్రభాకర్ భీమిలి యాదిరెడ్డి కే గోవర్ధన్ జోగు సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల మాల మహానాడు, సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత జాతీయ మువ్వన్నెల జెండా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న, జిల్లా సీనియర్ నాయకులు మామిళ్ల రత్నయ్య, రాపోలు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు బుంగ శేఖర్, కార్యదర్శి కాశమల్ల శేఖర్, కట్ట దానయ్య ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ సురుకంటి వెంకటరెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, అయిటిపాముల ప్రభాకర్, బుడగ జంగాల నాయకులు కల్లెం ముత్తు, కల్లెం వెంకటేష్, ఎదురుగట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులైనలబ్ధిదారులకు ధ్రువ పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

### -ముఖ్యఅతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో ఆదివారం రోజు ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసి నాలుగు పథకాలను నాతాళ్లగూడెం గ్రామంను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ నాతాళ్ల గూడెం గ్రామానికి ప్రజాపాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి వారికి అందించడానికి నాతాళ్ళగూడెం గ్రామాన్ని ఎంచుకోవడం వలిగొండ మండల నాతాల్లగూడెం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని ఈ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 05 మందికి అదేవిధంగా కొత్త రేషన్ కార్డులలో భాగంగా 96 కుటుంబాలకు పాత రేషన్ కార్డులో కొత్త వారి పేర్లు నమోదు 16 మంది చేసుకోవడానికి అదేవిధంగా రైతు భరోసా కింద ఆమోద యోగ్యమైన భూమి రైతులకు 380 మందికి లబ్ధిచే కూరుతుందని ఆయన అన్నారు. రేషన్ కార్డులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని ఆయన అన్నారు.రాష్ట్ర పౌరసరపరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రాష్ట్రం ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా కొత్త రేషన్ కార్డులో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.ఆయన మాట్లాడుతూ నాతాళ్ల గూడెం గ్రామంలో ఈ టాయిలెట్ ప్రాజెక్టు ప్రారంభించడం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆహ్వానించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం పాత రేషన్ కార్డుల ఉన్న పేర్లను తొలగించడం కొత్తవారి నమోదు చేసుకోవడం కార్యక్రమం చేయలేదని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారు లను ఎంపిక చేసి వారికి ఈ గ్రామంలో 96 రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని ఈ రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని అదేవిధంగా ఈ కొత్త రేషన్ కార్డులతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ సన్నబియ్యం కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం చొప్పున అందజేస్తామని ఆయన అన్నారు, మా ప్రభుత్వంలో బడుగు బలహీన నిరుపేద గిరిజన నిరుద్యోగ యువకులకు లబ్ధి చేకూర్చే విధంగా పని చేస్తున్నదని ఆయన తెలిపారు గత ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగ యువతి యువకులకు 55,143 ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రంలో పండించడంలో దేశంలోనే 155 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించారని 66.07 లక్షలు ఎకరాలలో ఓరి ధాన్యం పండించిన మన తెలంగాణ రాష్ట్ర రైతులు ముందు ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను రైతులు పండించిన వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేశామని ఆయన అన్నారు. భువనగిరి సభ్యులు అడగగా భీమ లింగం కాల్వ పిల్లాయి పెల్లి కాలువ ధర్మారెడ్డి కాల్వ అదేవిధంగా భీమలింగం కాలువ బొల్లపల్లి కాలువ అలా నగర్ కాలువ మంజూరు చేయడానికి ప్రయత్నం చేస్తానని ఆయన ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# పులిగిల్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

### -ప్రహరీ గోడ నిర్మాణం కై 101111 రూపాయలను విరాళంగా ప్రకటించిన కంచి రాములు




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. తన యొక్క తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి తన తల్లిదండ్రులైన ఫైల్ రాంరెడ్డి ఈశ్వరమ్మ ల జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో బహుమతులను అందజేశారు.పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం విరాళాలుపులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ కూడా నిర్మాణం లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అందుకోసం మొదటగా పైళ్ళ శేఖర్ రెడ్డి తన వంతు సహాయంగా పదివేల రూపాయలను విరాళంగా అందజేయడానికి ముందుకు రావడంతో నేనున్నానంటూ మరి కొంతమంది దాతలు కూడా అందుకు వచ్చారు. కంచి రాములు ఒక లక్ష ఒక వెయ్యి నూట ఒక రూపాయి విరాళంగా ప్రకటించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉన్నందున వారికి స్నాక్స్ ఖర్చులకోసం పదివేల రూపాయలను, ప్రహరీ గోడ నిర్మాణానికి పదివేల రూపాయలను పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రకటించారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి 10000 రూపాయలను విరాళంగా ప్రకటించారు. అదేవిధంగా మరి కొంతమంది దాతలు తమ వంతు సహాయంగా తల ఒక్కంటికి 5000 రూపాయలను కూడా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ ప్రత్యేకాధికారి సంధ్య, మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి, కోమ్మిడి లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిడి రామ్ రెడ్డి, కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ ఫైళ్ల రవీందర్ రెడ్డి, కంచి రాములు, పైళ్ళ శేఖర్ రెడ్డి, పైల్ల శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి,పల్సం భాస్కర్, భోగ రమేష్, గ్రామ నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## : పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేత

### -ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో



వలిగొండ మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో 76 వ స్వాతంత్ర దినోత్సవశుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం రోజు ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల,ప్రాథమిక పాఠశాలకు,ప్రతి సంవత్సరం,క్రీడా బహుమతులు,250 టిఫిన్ బాక్సులు సుమారు12000/వేల రూపాయలు టిఫిన్ బాక్సులుఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోస్కూల ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొని ఏజేఆర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోత్కూర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మోత్కూరు మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి, తీపిరెడ్డి మెగా రెడ్డి కొండ సోమంల్లు, గజ్జి మల్లేష్,మద్రి అనిల్, దాసరి తిరుమలేష్, బయని పిచ్చయ్య,రాంపాక నాగయ్య,డబ్బేటి శైలజ కట్ట ఇంద్రజ్యోతి, పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి, జిట్ట సాయి కుమార్,పొన్నెబోయిన మచ్చగిరి, మురిగల శీను,గడ్డమిది రమేష్, జంగ శివ,కూరెళ్ల రమేష్, దాసరి నరేష్,చుక్క అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎలుగ రామిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం



మోత్కూర్ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని రాగి బావి గ్రామంలో ఎలుగ రామిరెడ్డి ప్రమాదవశాత్తు మోత్కూరు పాలకేంద్రం నందు జారీ పడడం వలన వెన్నుపూస కి దెబ్బ తగలడంతో తన కాలు చేతులు పని చేయకపోవడం వలన ఈ రోజు మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి పరామర్శించడం జరిగింది అనంతరం వైద్య ఖర్చునిమిత్తం 25,000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి రాగి బావి గ్రామ మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య , మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి, రైతుబంధు మాజీ మండల కోఆర్డినేటర్ కొండ సోమంల్లు గజ్జి మల్లేష్ గ్రామ శాఖ అధ్యక్షులు పసునూరి సత్తిరెడ్డి పులగం దామోదర్ రెడ్డి పొన్నెబోయిన మచ్చగిరి మెండు నర్సిరెడ్డి కక్కరేని చంద్రయ్య %దీ=ూ% నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనాజిపురం గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మోత్కూర్ మండల రిపోర్టర్ ( శుభోదయం న్యూస్)76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మోత్కూర్ మండలం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అనాజిపురం చౌరస్తాలో మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య , మాజీ అధ్యక్షులు దిటి సందీప్, మండల నాయకులు.లేలెల బాలనరసయ్య , చింతల నర్సిరెడ్డి, నోముల వెంకన్న, రాధారపు మల్లేష్ , నార్సింగ్ మహేష్, నల్లపోగుల వెంకన్న, భూత్ అధ్యక్షులు కమ్మగాని సైదులు, కడమంచి సైదులు, నాయిని ఉపేందర్, ముక్కామల గణేష్, శ్యామల నరేష్, గుణగంటి అలందర్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మపురం గ్రామానికి చెందిన ఎల్లముల నవిన్ (సి ఎం ఆర్ ఎఫ్ )సహాయం



మోత్కూర్ మండల రిపోర్టర్( శుభోదయం న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో ధర్మాపురం లో ఇటీవల అనారోగ్య కారణంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన (సి ఎం ఆర్ ఎఫ్) సహాయనిధి అప్లై చేయుట కొరకై మండల ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం గారిని కలవగా వారు బిజెపి తుంగతుర్తి నియోజకవర్గం ఇంచ్చార్జ్ కడియం రామచంద్రయ్య సంప్రదించగా వెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ద్వారా అప్లై చేయగా మంజూరైన 21000 రూపాయలు చెక్ ఈరోజు తుంగతుర్తి ఇంచ్చార్జ్ కడియం రామచంద్రయ్య చేతుల మీదిగా లబ్ధిదారుడు మార్గం సుజాత అల్లుడు కి పనకబండ గ్రామంలో ఈ రోజు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబొగుళ వెంకటేష్ మండల నాయకులు బత్తిని సతీష్ పైళ్ళ సతీష్ గ్రామ శాఖ కార్యదర్శి నిలిగొండ జయమ్మ మహేశ్వరం నికిత నిలిగొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవని విస్మరించిన రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు 930యాజమాన్యం




మోత్కూరు మండల రిపోర్టర్( శుభోదయం న్యూస్) కార్మికులకు సెలవు దినం ప్రకటించకుండా పనిచేపిచ్చుకుంటూ కనీసం జెండా ఆవిష్కరణ చేయకుండా ... ఎందుకు ఎగరయ్యలేదని అడగగా ఆగస్టు15 తప్ప జనవరి26 మాకు తెలవదు మేము చేయము అని పొంతనలేని సమాధానం ఇంచార్జ్ సురేష్ రెడ్డి చెప్పడం జరిగింది వెంటనే బిజెపి నాయకులు కార్మికులతో పనులు బంజేపీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిటి సందీప్ ఎక్స్ ఎంపీపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ మరియు మండల నాయకులు పాల్గొని పనులు బంజేపీయడం జరిగింది.

## నగదు పారితోషికం అందించిన హైమద్ కు ఘనసన్మనం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): -బీర్కూర్ మండలం ధామరంచ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.గత సంవత్సరం పదవ తరగతి లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి స్థానం సాధించిన విధ్యతికి 10000 రూపాయలు బహుమానం రెండవ స్థానం సాధించిన విద్యార్థికి 5000 రూపాయల బహుమానం అందించిన ధామరంచ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు హైమద్. ఈ సందర్భంగా హైమద్ ను పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ ఘనంగా శాలువా తో సన్మానించడం జరిగింది..

శుభోదయం
సోమవారం -27-జనవరి-2025

## లబ్ధిదారులకు పత్రలను అందచేసిన అధికారులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):–అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అధికారులు తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ప్రారంభించడం జరిగింది.కావున బీర్కూర్ మండలం లో అర్హులైన లబ్ధిదారులకు నేడు పత్రాలను అందజేయడం జరిగింది.అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..జాబితా లో పేర్లు రాకపోయినా ఎవరు కంగారు పడవద్దు దరఖాస్తు పెట్టుకుంటే సరిపోతుంది అని అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమం లోఎంపిడిఓ వైస్ చైర్మన్ యామా రాములు,మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్,శశికాంత్, మధినేని నాగేశ్వర్ రావ్, సానేపూ గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):– కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీర్కూరు పట్టణంలో ముందుగా తహసీల్దార్ కార్యాలయం లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం %వీ=ా% లత జాతీయ జండా ను ఆవిష్కరించారు. తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అధికారులు వివిధ పార్టీ నాయకులతో ప్రిన్సిపాల్ వెంకన్న జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అలాగే మహాత్మా జ్యోతిభాపులే బాలుర గురుకుల పాఠశాల లో ప్రిన్సిపాల్ శివకుమార్. జాతీయ జండా ను ఆవిష్కరించారు. %వీభూ% విద్యార్థులకు ఆటపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ప్రిన్సిపాల్ శివకుమార్ విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో %ూవీజ% వైస్ చైర్మన్ యామ రాములు,మాజీ ఎంపీపీ లు రఘు, విజయ్ ప్రకాష్, శశికాంత్ అవారి గంగారం, సానిపు గంగారం, సందీప్ పాటిల్,కొరిమే రఘు తదితరులు పాల్గొన్నారు..

## మందకృష్ణ మాదిగ ప్రజాసేవకు పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):–మందకృష్ణ మాదిగ ప్రజాసేవకు పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయం–తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న నలభై ఏళ్ల ప్రజా సేవా జీవితంలో ముప్పై ఏండ్ల సామాజిక ఉద్యమాన్ని నడిపి, అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత, ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త, వికలాంగుల పెన్షన్ల ప్రదాత, వృద్దులు, వితంతువుల బతుకులకు దిక్కై, తెలంగాణ అమరుల వీరుల కుటుంబాల భరోసై, తెల్ల రేషన్ కార్డుదారులకు అన్నం మెతుకై, ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన ఎంఆర్పీయస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు రావడం అభినందనీయమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా అయనకు శుభాకాంక్షలు తెలిపారు. ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని, నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలను ఎమ్మెల్యే ప్రారంభించారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):– రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులను ఎల్లారెడ్డి మండలం మల్లాయపల్లి, నాగిరెడ్డిపేట మండలం అచ్చాయిపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా మన ప్రభుత్వం దూసుకుపోతుంది అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా విరాజిల్లుతుందని హర్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మండల అధికారులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ అధికారులను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):– ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఫారెస్ట్ ఆఫీస్ నందు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కోలా శ్రీనివాస్ నాయక్ గత మూడు నెలల క్రితం భవానిపేట్ గ్రామం లింగంపేట్ మండలం కు చెందిన అటవీ ప్రాంతం నందు విధులు నిర్వహిస్తుండగా ముంబాజిపేటకు చెందిన మాంజా నర్చేడ్ అనే వ్యక్తి అక్రమంగా తన జెసిబి తో అటవీ భూమిని చదును చేస్తుండగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అయిన శ్రీనివాస్ నాయక్ తన విధుల్లో భాగంగా మంజ నార్చేడ్ పై కేసు నమోదు చేసి జెసిబి ని సీజ్ చేసినాడు. ఇట్టి విషయమై గత కొన్ని రోజుల నుండి హైకోర్టు నందు కూడా కేసు నడుస్తున్నది. ఈనెల 26న శ్రీనివాస్ నాయక్ ఆఫీసులో ఉండగా మంజ నార్చేడ్, మంజా రాథోడ్ మరియు మాంజ గంగమ్మ ముగ్గురు ఆఫీసులోకి దౌర్జన్యంగా ప్రవేశించి మా జెసిబినే సీజ్ చేస్తావా అంటూ తనని ఇష్టం వచ్చినట్టు బూతు మాటలు తిట్టి చంపేస్తామని బెదిరించినారని అంతటితో ఆగకుండా ఫారెస్ట్ ఉన్నత అధికారులు రోడ్డుపై వాహనాల్లో వెళ్తుండగా వారిని అడ్డగించి ఇష్టం వచ్చినట్టు బూతులు తిట్టి తమ విధులకు ఆటంకం కలిగించారని శ్రీనివాస్ నాయక్ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



శుభోదయం న్యూస్ సంగెం : మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను పలువురు కొనియాడారు. తీగరాజుపల్లి లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మమత, రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, సాంబయ్యలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం,గ్రామ యువతి యువకులు, పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు,ఆయాలు, ఆశ వర్కర్లు,గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన బూస నరసయ్య



శుభోదయం న్యూస్ సంగెం: మండలంలోని రామచంద్రపురం గ్రామంలో కేసీఆర్ ఆదర్శ కాలనీ అధ్యక్షులు భూస నరసయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. బుస.నరసయ్య మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయింది, ప్రజల గుండెల్లో దేశభక్తి ఉండాలని కోరారు ఇట్టి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కెసిఆర్ ఆదర్శ కాలనీ సభ్యులు మాజీ .అధ్యక్షులు మాజీ ఉపాధ్యక్షులు. కార్యవర్గ సభ్యులు కోశాధికారులు. గౌరవ పెద్దలు రుష గాని తిరుపతి.నాగరబోయిన రమేష్.ముదురుకోళ్ల నాగరాజు. సందీప్.రారాజు. వేల్పుల ఆంజనేయులు. అనిల్ .రాజు.శ్రీకాంత్.కర్ణాకర్. చారి. రవి. నిరంజన్. సుధాకర్. దేవదాస్. రాజు. పాపయ్య.రాజు.అఖిల్. తదితరులు పాల్గొన్నారు..

## చెవ్వ స్వామి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



పరకాల నియోజకవర్గం, శుభోదయం న్యూస్ : ఈరోజుసంగెం మండలంలోని మొండ్రాయి గ్రామంలో కీర్తిశేషులైన చెవ్వ స్వామి గారి యొక్క కుటుంబాన్నిపరామర్శించిన నాయకులు చెవ్వ స్వామి గారి కుటుంబాన్ని వారి యొక్క కుమారులు యాదవ సంఘం గ్రామ పార్టీ అధ్యక్షులు చెవ్వ రవీందర్ సుధాకర్ గారిని వారి యొక్క తమ్ముడు అయిన చెవ్వ మొగిలి గారిని పరమశించి ధైర్యం చెప్పిన సంగెం మండల కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగినది పాల్గొన్నవారు గుమ్మడి హరిబాబు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టం సంపత్ గారు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజన్ రావు గారు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షులు మడత కేశవులు గారుసంగెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండ నరేష్ గారు లంకల పెల్లి చంద్ర స్వామి గారు కడిదల రాజుగారు సీనియర్ నాయకులు మరియు బి ఆర్ ఎస్ మండల నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు వారి యొక్క ఇరువురి కుటుంబాలను పరామర్శించినారు ధైర్యం చెప్పి మేమున్నామని ధైర్యము చెప్పడం జరిగినది.

## క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా మంత్రి కొండా సురేఖ



వరంగల్ జిల్లా (శుభోదయం న్యూస్): వరంగల్ జిల్లా కరీమాబాద్ లోని రామస్వామి స్టేడియంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ కు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాసేపు మ్యాచ్ ను వీక్షించిన అనంతరం విజేతలకు మంత్రి సురేఖ ట్రోఫీ అందజేశారు. యాంత్రిక యుగంలో ప్రతి మనిషికి ఫిజికల్ ఫిట్ నెస్ చాలా అవసరమనీ, రాష్ట్ర ప్రభుత్వం



విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దేందుకు చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యతనివ్వాలని నిర్ణయించిందని మంత్రి తెలిపారు. పిల్లల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో సీఎం కప్ క్రీడోత్సవాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహించిందని తెలిపారు. భవిష్యత్తులో క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా వారి ఉద్యోగాలు, ప్రోత్సాహకాలను అందించే దిశగా నూతన క్రీడా పాలసీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లును ఆమోదించుకున్న విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి,శుభోదయం న్యూస్: పాపన్నపేట మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సురేష్ బాబు జెండా ఎగరవేశారు.పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,తహసీల్దార్ కార్యాలయంలో సతీష్ కుమార్,ఎంపీడీఓ కార్యాలయంలో విష్ణువర్ధన్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారి నాగ మాధురి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నర్సింలు,పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహ కార్యాలయం వద్ద వార్డెన్ సత్యం,పాపన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్మన్ మల్లేశం,ఏడుపాయల దేవస్థానం వద్ద ఈవో చంద్రశేఖర్,మువెన్నెల పథకావిష్కరణ చేశారు.విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు.వివిధ పార్టీ కార్యాలయల వద్ద నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## సంక్షేమ పథకాలు ప్రారంభం



పాపన్నపేట,మండల రిపోర్టర్ రవి,శుభోదయం న్యూస్:మండల పరిధి లోని పోడ్చన్‌పల్లి తండాలో 105 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు లు,ఇందిరమ్మ ఇండ్లు అమలు కావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పొడ్చన్ పల్లి తండాలో ఆదివారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విచ్చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి డి.ఎల్.పి.వో సురేష్ బాబు,తహసిల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీవో విష్ణువర్ధన్,వ్యవసాయ శాఖ అధికారి నాగమాధురి,వ్యవసాయ విస్తరణ అధికారులు అభిలాష్,రజిత, అసిఫ్,పంచాయతీ కార్యదర్శి డి,మల్లేశం,కాంగ్రెస్ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,నరేందర్ గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కుసంగి గ్రామంలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మెదక్ జిల్లా టేక్మాల్ మండలం (శుభోదయం న్యూస్) : కుసంగి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో నైపుణ్యం సంపాదించాలని మరియు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని విద్యార్థులలో దేశభక్తిని క్రమశిక్షణని చిన్నప్పటినుంచే అలవాటు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజి ఉపాధ్యక్షులు ప్రవీణ్, యూత్ సభ్యులు భూపాల్, శివ, రమేష్ ,ఆనంద్, కొండల్, అరుణ్, సురేష్ ,ప్రభు, అబ్దుల్, శ్రీధర్ రెడ్డి, ఫరూక్, నందు, తథితరులు పాల్గొన్నారు

## మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్
### అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మున్సిపల్ కార్యాలయం, జిల్లా పరిషత్ హై స్కూల్ భవనాలకు శంకుస్థాపన



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం శాశ్వత ప్రతిపాదికన ప్రభుత్వ భవనాలు నిర్వహిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో ఒక కోటి 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కోటి రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ కార్యాలయం, 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణ పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అమీన్పూర్ మున్సిపల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎన్ టి పి సి లో ప్రముఖ వ్యాపారవేత్త వేణు మాలనీ కుటుంబ సభ్యుల అన్నదాన కార్యక్రమం




రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి(శుభోదయం న్యూస్) మానవ సేవయే మాధవ సేవని ప్రముఖ వ్యాపార వేత్త వేణు మలానీ అన్నారు. ప్రముఖ వ్యాపార వేత్త వేణు మలానీ వారి కుటుంబ సభ్యులు 76వ గణతంత్ర దినోత్సవం రోజున ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్లో, కాజిపల్లి శ్రీ మయి గ్రాండ్స్ హోటల్ వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. వారి కుటుంబంలో మరణించిన పెద్దల జ్ఞాపకార్థం ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు ఈ అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్, రెడ్డి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముకుంద రెడ్డి ఈ కార్యక్రమంలో హాజరై మాట్లాడారు. ప్రముఖ వ్యాపార వేత్త వేణు మలానీ, వారి కుటుంబ సభ్యులు మానవత్వం కలిగిన మంచి మనుషులని, ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆశ్రయించిన వారందరికీ వారు తోచిన సహాయం చేస్తుంటారని, అనేక సార్లు గోదావరిఖని ప్రాంతంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మలానీ కుటుంబ సభ్యులు ప్రజల ఆకలి తీర్చడానికి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారని, 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వారు చేసే మహాకార్యం అన్నదాన కార్యక్రమాలు ఈ రోజు నుంచి ప్రారంభించడం శుభపరిణామమని ఆకలితో ఉన్న వారి కడుపు నింపడానికి వారు చేపట్టిన కార్యక్రమం చాలా అభినందనీయమని, వారు అన్నదాన కార్యక్రమాలే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారని, తాను వ్యాపారంలో సంపాదించిన సంపాదనను కొంత మేరకు ప్రజలకు సేవా కార్యక్రమాలతో ఖర్చు చేయడం సంతోషకరమని, రాజకీయాలకు అతీతంగా నిస్వార్థమైన సేవతో ఎలాంటి స్వలాభం ఆశించకుండా వేణు మలానీ సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా గొప్ప విషయమని, వేణు మలానీ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటూ వారు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో కొనసాగుతూ ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు. వేణు మలానీ చేసిన సేవలే వారి కుటుంబానికి ఆశీస్సులని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రావు, సురేందర్ రెడ్డి, సురేష్, ప్రవీణ్ లోయ, శ్రీకాంత్, సతీష్, బలరాంతోపాటు వేణు మలానీ శ్రేయోభిలాషులు తదితరులున్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకం ఎగరవేసిన పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కమిషనర్ జె. అరుణశ్రీ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలోనడిపించాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బి. ఆర్ . అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయి 76 సంవత్సరంలోకి అడుగుపెట్టి దేశంలో పటిష్టంగా అమలవుతుందని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలు నెరవేర్చే విధంగా దేశాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదివారం జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది బాగా పని చేస్తున్నారని మరింత మెరుగైన సేవలు అందించి నగరాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వ చర్ల కృష్ణవేణి , జనగామ కవితా సరోజినీ , నగునూరి సుమలత , ఖాజా సనా , కుమ్మరి శ్రీనివాస్ , బాల రాజ్ కుమార్ , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాయలింగు, ఇ ఇ రామన్ , ఎ సి పి శ్రీధర్ ప్రసాద్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ ఆంజనేయులు , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్, కుమార స్వామి సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక , నగర పాలక సంస్థ పలు విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## సీబీఐటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తన క్యాంపస్లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో మరియు వైభవంగా జరుపుకుంది. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి నరసింహులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది.ప్రొఫెసర్ నరసింహులు తన ప్రసంగంలో ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు మరియు దేశ నిర్మాణంలో యువ ఇంజనీర్ల బాధ్యతను నొక్కి చెప్పారు. రాజ్యాంగ నిర్మాతలు రూపొందించిన ఐక్యత, సమగ్రత, ఆవిష్కరణల విలువలను పరిరక్షించాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.

## రిపబ్లిక్ డే సందర్భంగా డ్రాయింగ్ పోటీల బహుమతి పంపిణీ కార్యక్రమం




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : హైదరాబాద్లోని బండ్లగూడ జాగీర్లో ఉన్న భవానీ ఛారిటబుల్ ట్రస్ట్ రిపబ్లిక్ డే డ్రాయింగ్ పోటీల బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. రిపబ్లిక్ డే స్ఫూర్తిని వర్ణించే శక్తివంతమైన మరియు స్ఫూర్తిదాయకమైన డ్రాయింగ్ల ద్వారా తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించిన పాల్గొనేవారి సృజనాత్మకత మరియు దేశభక్తిని ఈ కార్యక్రమం జరుపుకుంది. ఈ కార్యక్రమానికి సీబీఐటీ ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో) డాక్టర్ జీఎన్ఆర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ ప్రసాద్ తన ప్రసంగంలో, కళాత్మక ప్రతిభను పెంపొందించడంలో మరియు యువతలో జాతీయ గౌరవాన్ని నింపడంలో ట్రస్ట్ చేస్తున్న కృషిని కొనియాడారు. అతను పాల్గొనే వారి అసాధారణమైన సృజనాత్మకతకు మెచ్చుకున్నారు మరియు కళ ద్వారా తమను తాము వ్యక్తీకరించడాన్ని కొనసాగించమని వారిని ప్రోత్సహించారు, ఇది మార్పు మరియు ఐక్యతను ప్రేరేపించడానికి శక్తివంతమైన మాధ్యమంగా ఆయన అభివర్ణించారు. విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులు, సర్టిఫికెట్ల పంపిణీతో వేడుక ముగిసింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కళాభిమానుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది, ఇది కళ మరియు దేశభక్తి యొక్క చిరస్మరణీయ వేడుకగా మారింది. ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీమతి మైలవరపు భవానీ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాణ్యతను, క్రమశిక్షణను కొనసాగించేందుకు ట్రస్ట్ చేస్తున్న కృషిని గురించి తెలిపారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ కార్యాలయాలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భాగంగా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రెడ్డి, మనో హర్, కార్యాలయ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి, బత్తిని సహదేవ్, యువజన నాయకులు బత్తిని వరుణ్ గౌడ్. బత్తిని చిన్న నగేష్, యువజన నాయకుడు పుసుకూరి లింగస్వామి, కాసుల వెంకన్న, కొండూరి భాస్కర్, కొండూరు సాయి, పల్లెర్ల రాజు, బోళ్ల శ్రీనివాస్, కుందారపు కొమురయ్య, స్థానిక నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని 76వ గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## గోదావరిఖని బిజెపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు
### ముఖ్యఅతిగా బిజెపి మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమారపు లావణ్య




గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) స్థానిక శివాజీ నగర్ లోని బిజెపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మహిళా మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సోమవారపు లావణ్య, ముఖ్య అతిథి హాజరై జాతీయ జెండాను వారి చేతుల మీదుగా ఎగురవేశారు అనంతరం వారు మాట్లాడుతూ... ఢిల్లీలోని నరేంద్ర మోడీ భారతదేశంలోని ఉన్నటువంటి పురాతమైన దేవాలయాలు కాపాడే దిశగా ముందుకెళ్తున్నారుభారతదేశ ప్రధాని, ప్రపంచం గర్వించదగిన నేత నరేంద్ర మోడీ పాలనలో మువ్వన్నెల జెండా మురుస్తున్నది అని సంతోషం వ్యక్తం చేశారు గత 11 సంవత్సరాలుగా ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా భారత్ ప్రగతి ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో నిలుస్తున్నది అని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాల కీర్తికి అగ్రరాజ్యాలు సైతం నేడు సెల్యూట్ చేయడం శుభ పరిణామం అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో నెంబర్ 1గా నవభారత్ అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. ప్రతి భారతీయుడు దేశం కోసం జీవించాలని అన్నారు. దేశ ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులుగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి భారతీయుడు పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కాసిపేట శివాజీ సోమారపు అరుణ్ మహావాడి రామన్న సునీల్ కుమార్ కోదాటి ప్రవీణ్ సురేష్ పటేల్ బుడిద రమేష్ సుల్వా లక్ష్మీనారాయణ సతీష్ యాదవ్ కుమార స్వామి శ్రవణ్ గాలిపెల్లి సంపత్ న్యాయవాది చంద్ర శేఖర్ న్యాయవాది సురేష్ మేడి రాజు శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ మక్తాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



శేర్లింగంపల్లి, నియోజకవర్గం ప్రతినిధి – హేమాప్రియ (శుభోదయం న్యూస్): శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మక్తాలో ఈరోజు 76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథులుగా డిఫెన్స్ వెటర్నస్ ఆర్గనైజేషన్స్ వారిని ప్రజయ్ షెల్టర్స్ అసోసియేషన్ వారు జెండా ఆవిష్కరణ కోసం ఆహ్వానించినారు. ముఖ్య అతిథులుగా డిఫెన్సె వెటర్నస్ ఆర్గనైజేషన్ కెప్టెన్ కే రామన్ స్వామి,స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ కెప్టెన్ కె. మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ సి. యోగేష్ కుమార్ తెలంగాణ, సుబేదార్ ప్రదీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ తెలంగాణ, కెప్టెన్ ఠాగూర్ సింగ్ దామి ఎగ్జిక్యూటివ్ మెంబర్ తెలంగాణ,



కెప్టెన్ జే కె పాండే ఎగ్జిక్యూటివ్ మెంబెర్, న్యూస్ ఇంచార్జి హేమ ప్రియా, ప్రజయ్ షెల్టర్స్ అసోసియేషన్ మెంబర్స్ తెలంగాణ గణతంత్ర దినోత్సవం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిఫెన్స్ వెటర్నస్ ఆర్గనైజేషన్ వారికి పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు పిల్లలు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా జరిపించినారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెప్టెన్ రామన్ స్వామి మాట్లాడుతూ కొన్ని విషయాలను వివరించడం జరిగింది భారత రాజ్యాంగ 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన విషయం మనందరికీ తెలిసిందే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా పేరు తెచ్చుకున్నారు దేశానికి ఒక క్రమబద్ధమైన అర్థవంతమైన రాజ్యాంగాన్ని రూపొందించి అమలు చేయడంలో ఆయన చేసిన అపారమైన కృషి వల్ల ఆయనను భారత రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారు దేశానికి రాజ్యాంగం ఎందుకు అవసరం అనేది కూడా మనమందరము తెలుసుకోవాలి అని చెప్పారు ఇల్లు కావచ్చు చదువుకునే పాఠశాల కావచ్చు మన దేశం కావచ్చు మన ఇష్టం వచ్చినట్లు సాగితే అది నాయకుడు లేని ఓడలా నడుస్తుంది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన రోజున దేశ ప్రధాని ఎర్రకోటపై



జెండాను ఎగురవేసి ప్రసంగిస్తారు అయితే గణతంత్ర దినోత్సవం నాడు దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి ఢిల్లీలోని రాజ్ పథ్ వద్ద జాతీయ పథకాన్ని ఎగురవేస్తారు, దేశ రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగం దీనితో అసలు భారత రాజ్యాంగం చేతితో రాశారు దీనిని ప్రేమ్ బీహారి తన అందమైన చేతిరాతతో ఆంగ్లంలో రాశారు ఈ మూల రాజ్యాంగాన్ని మన దేశ రాజధాని న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో భద్రపరిచారు ఇది నేటికీ అలాగే ఉంది, దేశ రాజ్యాంగం కంటే గొప్పది ఏదీ లేదు ఈ రాజ్యాంగం పవిత్ర గ్రంథం అని చెప్పుకోవాలి అని కెప్టెన్ రామన్ స్వామి తన మాటల్లో వెల్లడించారు. అనంతరం ప్రజయ్ షెల్టర్స్ వారికి కృతజ్ఞతలు తెలిపి కార్యక్రమం ని విజయవంతంగా ముగించారు.

# ఆధునీకరణతో అలరారుతున్న ఆధ్యాత్మిక మందిరం 'కానుక మాత దేవాలయం'



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన పురాతన క్రైస్తవ దేవాలయాల్లో ఒకటిగా భాసిల్లుతున్న రెంటచింతల కానుకమాత దేవాలయం ఆధునీకరణతో అలరారుతుండటంతో భక్తజనం పరవశులవుతున్నారు. నేటి అద్భుతమైన ఆర్కిటెక్ట్, ఇంజనీరింగ్ ప్రమాణాలు నాడు లేకున్నా ఎటువంటి ఆధారం లేకుండా నిర్మితమైన గోపురం స్థానిక తాపీపని వారి నైపుణ్యానికి మచ్చుతునకగా నాటి దేవాలయ నిర్మాణం చెబుతోంది. గ్రామానికి చెందిన పలువురు విచారణ గురువులుగా, మఠకన్యలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నారంటే క్రైస్తవ్యానికి సంబంధించి ఈ గ్రామ ప్రాధాన్యత ఏమిటో అర్థం అవుతుంది. జిల్లా మొత్తం మీద క్రైస్తవులు ఎక్కువగా నివసించే గ్రామంగా రెంటచింతల పేరొందింది. గ్రామంలో క్రైస్తవ సంఘం 18వ శతాబ్దంలోనే వెలసినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. అప్పటినుంచి ఈనాటి వరకు విదేశీ, స్వదేశీ గురువులు ఎంతోమంది ఇక్కడ క్రైస్తవ సంఘాలను ప్రోత్సహిస్తూ రెంటచింతల గ్రామానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను అభివృద్ధి పరిచారు. కొంతకాలం ఫ్రెంచ్ గురువులు మత బోధనలు చేసి విద్య, వైద్య సౌకర్యాలను ప్రజలకు అందించారు. 1850లో కానుక మాత దేవాలయం నిర్మాణం జరిగింది. నాడు రెంటచింతల క్రైస్తవ విచారణలో మూడు గ్రామాలున్నాయి. కాలక్రమేణా క్రైస్తవ విశ్వాసులు అధికం కావడంతో పురాతన కానుక మాత దేవాలయం ప్రాంగణంలోనే మరో దేవాలయాన్ని 1981 లో నిర్మించారు. స్థానిక కూలీలు అహోరాత్రులు శ్రమించి దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది తమ నైపుణ్య ప్రతిభను చాటారు. దేవాలయ నిర్మాణ సమయంలో చర్చి పీఠంపై భాగం ఎటువంటి దూలం గానీ, మరే ఇతర ఆధారంగాని లేకుండా నిర్మించటం విశిష్టత. దేవాలయ శిల్ప చాతుర్యం ఎంతో రమణీయంగా ఉంటుంది. ప్రస్తుతం రూ.5 కోట్ల వ్యయంతో కానుక మాత దేవాలయం ఆధునీకరణ పనులు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన విచారణ గురువులుగా వచ్చిన మత గురువులు మతవ్యాప్తితో పాటు గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 2 న జరిగే దేవాలయం ఉత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివస్తారు. గతంలో ఇక్కడ పనిచేసిన గురువులు తమ త్యాగబుద్ధితో, నిరాడంబర జీవితంతో ఈ ప్రాంత ప్రజలను ఆకట్టుకుని ఇక్కడి ప్రజలను క్రైస్తవ్యం వైపు మరల్చారు. గ్రామానికి చెందిన పలువురు ఫాదర్లుగా, క్రైస్తవ కన్యలుగా వివిధ ప్రాంతాల్లో సేవలందిస్తున్నారంటే ఈ గ్రామ విశిష్టతను అర్థం చేసుకోవచ్చు. ప్రజలకు మంచినీటి సౌకర్యంతో పాటు, రైతులకు సాగునీరు అందించేలా దశ బంధు కాలువ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన మత గురువులు, విద్యా కేంద్రాలను ఏర్పాటు గావించి విద్యా వ్యాప్తి లోను విశిష్టత చూపి పలు సామాజిక సేవల్లో భాగస్వాములయ్యారు. ఉత్సవాల ప్రారంభానికి సూచికంగా ఈనెల 24వ తేదీన దేవాలయంపై శాంతికపోతాన్ని ఎగురవేశారు. 175 వ కానుకమాత దేవాలయం నవీనీకరణ ఉత్సవానికి ఈసారి ఎడ్ల బండలాగుడు పోటీలు మరో ఆకర్షణ కానున్నాయి. స్థానిక కళాకారులచే నాటక ప్రదర్శనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవానికి వన్నె తేనున్నాయి. ఉత్సవ దివ్య పూజాబలి ప్రార్థనల్లో గుంటూరు బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య, కడప బిషప్ గాలి బాలితో పాటు గోవిందు జోజి పీఠాధిపతులు పాల్గొననున్నారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను క్రైస్తవ మత పెద్దలు పర్యవేక్షిస్తున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మండల వ్యాప్తంగా 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలను పలు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ దేవి జాతీయ



జెండాను ఆవిష్కరించగా టీడీపీ నేతలు సుమంత్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు. ఉత్తమ వార్డుకు ఎంపికైన ఎంపీడీవోను వారు ఈ సందర్భంగా సత్కరించారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏఈ మస్తాన్ వలి జాతీయ జెండాను ఎగురవేయగా కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసాచారి, లైన్ మెన్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు. గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు విన్యాసాలు చేస్తూ జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోవడానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం వంటి గొప్ప ఆదర్శాలను తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నేత నాగిరెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## డక్కిలి పోలీస్ స్టేషన్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్) జనవరి26: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డక్కిలి పోలీస్ స్టేషన్ జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ గౌడ్ జాతీయ జెండాని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని దాదాపు 2శతాబ్దాలకుపైగా ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన మాన ప్రాణత్యాగాలు చేశారు అని అన్నారు దేశానికి ఏ కష్టం వచ్చినా ప్రతి ఒక్కరు ముందుండి దేశం కోసం పోరాడాలి అన్నారు ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా... ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగాముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ... దేశ ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రవితేజ గురవయ్య వెంకటేశ్వర్లు లక్ష్మీదేవి విజయలక్ష్మి అజయ్ జహీర్ భాస్కర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గాను ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్



వెంకటగిరి నియోజకవర్గఓ ఇన్చార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్) జనవరి26 : వెంకటగిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వల్లం రాజేంద్రప్రసాద్ కు 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రశంస పత్రం అందజేశారు ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తన స్టేషన్ పరిధిలోని ప్రజలకు వృత్తి పట్ల ఎంతో నిజాయితీగా నిబంధనతో డ్యూటీ చేసినందుకు గాను గుర్తించి ప్రశంస పత్రం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా తనకు సహకరించిన ఉన్నంత అధికారులకు సహాయ ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకులంలో 76వ గణతంత్ర వేడుకలు







బిట్రగుంట, (శుభోదయం న్యూస్): శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా కావలి నియోజకవర్గం, బోగోలు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం ప్రిన్సిపల్ పద్మావతి ఆధ్వర్యంలో 76వ గణతంత్రవేడుకలనుఘనంగానిర్వహించారు. భారతరాజ్యాంగనిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచింపచేసిన భారతరాజ్యాంగంఅమలులోనికివచ్చిన జనవరి26వతేదీని భారతదేశంలోరిపబ్లిక్ డేగాసంబరాలుజరుపుకుంటున్నామని,నేడు మనంఅనుభవిస్తున్న స్వేచ్ఛస్వాతంత్ర్యాలు మనకందించడానికి ఎందరోత్యాగధనులుతమ ధన,మాన,ప్రాణాలనుత్యాగంచేశారని, వారిస్ఫూర్తితోవిద్యార్థిదశనుండే దేశభక్తినిఅలవరుచుకోవాలని విద్యార్థులకుతెలియజేశారు. కార్యక్రమంలోభాగంగావిద్యార్థులు ప్రదర్శించినపలుసాంస్కృతికకార్యక్రమాలుఅలరించాయి. పై కార్యక్రమంలోకళాశాలసిబ్బంది విద్యార్థులుతదితరులుపాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ లోఘనంగా76వ గణతంత్ర దినోత్సవం



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోఆదివారం 76వగణతంత్రదినోత్సవాన్ని ఈసీఈడిపార్ట్మెంట్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సంయుక్తంగాఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాలడైరెక్టర్ డాక్టర్ కే.రాజారెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్.రెడ్డిముఖ్యఅతిథులుగా పాల్గొనిత్రివర్ణపతాకమును ఎగురవేశారు. అనంతరం గణతంత్రదినోత్సవముఖ్య ఉద్దేశము,జనవరి26న జరుపుకోవలసినఆవశ్యకతను విద్యార్థినివిద్యార్థులకు



తెలియజేశారు. అనంతరం గణతంత్రదినోత్సవంపై నిర్వహించినవ్యాసరచనపోటీలో గెలుపొందినవారికిబహుమతులు అందజేశారు. పైకార్యక్రమంలో కళాశాలఏవో ఆర్వి.రమణారెడ్డి ఎన్ఎస్ఎస్సమన్వయకర్తఏ.కిరణ్ కుమార్ అన్నివిభాగాల అధిపతులు,అధ్యాపకులు, అధ్యాపకేతరసిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలంలో ని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల పై ఆదివారము 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయం, సాధన పాఠశాల లో తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో విశ్వమోహన్, జాపల తండా పాఠశాలపై జడ్పిటిసి పులికొండ నాయక్, సర్పంచ్ లక్ష్మీ ,తుగ్గలి పోలీస్ స్టేషన్లో సిఐ పులి శేఖర్, ఎస్సై కృష్ణమూర్తి, తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రతిమ, ఉపాధి హామీ కార్యాలయం లో ఏపీవో హేమ సుందర్ , వెలుగు భవనం లో ఏపీఎం రాధాకృష్ణ, కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ షాహీన, జొన్నగిరి జెడ్పి పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్ యాదవ్, జొన్నగిరి గ్రామ సచివాలయం లో పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి, జొన్నగిరి ఎస్సీ హాస్టల్లో వార్డెన్ రమేష్, ఉప్పర్లపల్లి, మారెళ్ళ సొసైటీ కార్యాలాల లో సీఈవోలు గిడ్డయ్య, మనోహర్ నాయుడు, జిజీ రాళ్ల పాఠశాలపై టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, రాంపల్లి లో సర్పంచ్ మనేంద్ర, టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు లు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా జొన్నగిరి జెడ్పి పాఠశాల లో జరిగిన వేడుకల లో చైర్మన్ మిద్దె రవి కుమార్ యాదవ్, సర్పంచ్ ఓబులేసు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు తదితరులు మాట్లాడుతూ ఎందుకు గణతంత్ర దినోత్సవ వేడుకల ను జరుపుకుంటున్నాము అనే విషయాలపై విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధన పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, టిడిపి నాయకులు సంఘాల బాలన్న, లక్ష్మణ స్వామి, సంఘాల కృష్ణ ,మీసాల శేఖర్, జయరాముడు, హోటల్ మల్లికార్జున, ఆంజనేయులు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## సహకార సంఘాల ద్వారా రైతుల అభివృద్ధికి విరివిగా రుణాలు : సీఈవో గిడ్డయ్య.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): గ్రామీణ ప్రాంతాల్లో రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు విరివిగా రుణాలు అందివ్వడం జరిగిందని ఉప్పర్లపల్లె వ్యవసాయ ప్రాథమిక పరపతి సహకార సంఘం సీఈవో గిడ్డయ్య అన్నారు. ఆదివారం జొన్నగిరి సొసైటీ భవనంలో రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఈఓ గిడ్డయ్య మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ ఉప్పర్లపల్లి సొసైటీ ద్వారా వ్యవసాయ రుణాలు అందివ్వడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకుంటే ఆ రైతులకు కూడా రుణాలు ఇస్తామని తెలిపారు . రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి ,రైతుల అభివృద్ధికి సహకారం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు నాగరాజు, సురేంద్ర, గిరేంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టల పై అమృత్ సరోవర్ వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలంలో ని11 చెరువు కట్టల పై ఆదివారము 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అమృత్ సరోవర్ వేడుకలను జొన్నగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుకట్టలో జరిగిన అమృత సరోవర్ వేడుకలు సర్పంచ్ లు , ఓబులేసు, నీటి సంఘం అధ్యక్షులు గుంత రంగుడు, విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్ యాదవ్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమృత సరోవర్ పథకం కింద మండలంలోని 11 చెరువులలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. వర్షము నీరు వృధా కాకుండా చెరువులో నిల్వ ఉండే విధంగా పనులు చేయడం జరిగిందన్నారు. వర్షపు నీరు చెరువులలో నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. తద్వారా వ్యవసాయ బోరుబావులు లో నీటిమట్టం పెరిగి రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉపాధి పనులు కూడా భూగర్భ జలాలు పెరిగే పనులను ఉపాధి హామీ పథకం కింద కూలీల చేత చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సంఘాల బాలన్న, లక్ష్మణస్వామి, జయరాముడు, మీసాల శేఖర్, హెూటల్ మల్లికార్జున, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ గుండెల్లో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక స్థానం : ఆళ్ళ హరి



గుంటూరు:(శుభోదయం న్యూస్ ):గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి



మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ మనసులో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే క్రమంలో పారిశుధ్య కార్మికులు పడే కష్టం వర్ణనాతీతమన్నారు. పారిశుధ్య కార్మికులకు యావత్ సమాజం ఎప్పుడూ ఋణపడి ఉంటుందన్నారు. కార్మిక లోకానికి జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని ఆళ్ళ హరి అన్నారు. రాష్ట్ర రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ , జనసేన నగర కార్యదర్శి మెహబూబ్ బాషా , చెన్నం శ్రీకాంత్ , మాడుగుల నరసింహ , పల్లె పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో టైర్స్ ఫౌండేషన్ రియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.... 76వ రిపబ్లిక్ డే సందర్భంగా గెలిచిన విద్యార్థులకు బహుమతులు



, వరదయ్య పాలెం(శుభోదయం న్యూస్ ):: వరదయ్యపాలెం మండలం రాచర్ల పాఠశాలలో 76వ రిపబ్లిక్ డే సందర్భంగా అపోలో టైర్స్ ఫౌండేషన్ రియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు డ్రైవింగ్, ప్లాస్టిక్ వల్ల వచ్చేలో పాల గురించి పోటీలు నిర్వహించారు, ఈ పోటీలో గెలిచిన పిల్లలకు బహుమతులు ఫీల్డ్ సూపర్వైజర్ శ్యామ్ కుమార్, కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్, ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది, ఎక్కడికి గ్రామంలో ఉన్న పెద్ద మనుషులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ.



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్)గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వైభవ్ రెసిడెన్సి అండ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారు " మహిళా సాధికారత కొరకు " అనే అంశాన్ని ప్రాతిపదిగ్గా తీసుకొని టైలరింగ్ వృత్తిలో నైపుణ్యం కలిగినటువంటి 15 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగింది. టైలరింగ్ ద్వారా వచ్చేటువంటి ఆదాయంతో జీవనోపాధిని పెంచుకొని ఆనందకరమైనటువంటి కుటుంబ జీవితం గడపాలని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, ప్రోగ్రాం కన్వీనర్ పటాన్ నాగూర్ వలి అభిలాషించారు. ఈ



కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య, కె.సి.పి హెచ్.ఆర్. గుడ్డేటి శ్రీనివాసరావు,తుమ్మలరాధ, కనక శ్రీ, చెరుకూరి నరసింహారావు, కోనేరు శంకర్, ఆలేటి కోటేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, కర్నాటి వాసు, కొండా లీలా ప్రసాద్, తి ర్లికశ్రీనివాసరావు,లవ్ అండ్ లాఫ్ క్లబ్ సభ్యులు, జాగృతి మహిళా మండలి సభ్యులు అరుణ,శివ, పద్మ పాల్గొన్నారు. కుట్టు మిషన్లు ఇచ్చి జీవనోపాధి అవకాశాల పెంపు కొరకు ప్రోత్సహించినందుకు, లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# లింగసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





లింగసముద్రం, మండలం రిపోర్టర్ - సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండల పరిషత్ కార్యాలయం లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాన ఏగురవేయటం జరిగినది అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని గురించి మాట్లాడరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు. ఎంఈఓ శివకుమార్. మెడికల్ ఆఫీసర్ రమేష్ బాబు. డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయం వద్ద 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం శాఖ గ్రంథాలయం దోర్నాల నందు 76 వ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు డివి సుబ్బారెడ్డి గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి చిత్తూరి హారిక గారు గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీయుత ఎన్ శివకోటేశ్వరావు గారు పాల్గొనడం జరిగింది తదుపరి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచి జాతీయగీతంతో ఈనాటి కార్యక్రమము ముగించడం జరిగినది.

# సెయింట్ మార్క్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):76వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని సెయింట్ మార్క్స్ స్కూల్ నందు విద్యార్థులు స్వాతంత్ర ఉద్యమ నాయకుల గెటప్ లతో అలరించారు. ప్రిన్సిపాల్ ఎం జయ కుమార్ జాతీయపతాక ఆవిష్కరణ గావించారు .విద్యార్థులు దేశభక్తి గీతాలాపన చేశారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ 1950 జనవరి 26 వ తేదీ నుండి మన సొంత రాజ్యాంగం ద్వారా పరిపాలన సాగిస్తున్నామని,





రాజ్యాంగ రచన గావించిన రాజ్యాంగ రచన కమిటీ గురించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి విపులంగా వివరించారు. అలాంటి దేశ నాయకుల అడుగుజాడలలో విద్యార్థులు నడవాలని, ఉత్తమ పౌరులుగా ఉండాలని, కోరారు. విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. చివరగా జాతీయ గీతాలాపన చేశారు. ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారి 565,167 బి కలిసే కూడ

## బిక్కుబిక్కుమంటున్న వాహనదారులు



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్ ): పట్టణంలోని నెల్లూరు రోడ్డు (అయోధ్య నగర్, డివి జంక్షన్) నందు 565,167 బి కలిసే జంక్షన్ (కూడలి) ప్రమాదాలకు నిలయంగా మారి వాహనదారులకు అగ్నిపరీక్ష పెడుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన మార్గదర్శకాలు, మార్గాలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయకుండా ఉండడంతో గత కొద్ది రోజులలోనే వరుసగా నాలుగు ప్రమాదాలు జరగడం జరిగింది. ఆదివారం ఉదయం ఆర్టీసీ బస్సు, కారు ప్రమాదానికి గురికావడంతో స్థానికులు ఆ ప్రాంతానికి వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జాతీయ రహదారి అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు

# ఉత్తమ లైన్మెన్ గా ఎస్ఈ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న షేక్ కాలేషా మస్తాన్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్ ):పామూరు పట్టణంలో విద్యుత్ శాఖ లైన్మెన్ గా ఉత్తమ సేవలు అందిస్తున్న షేక్ కాలేషా మస్తాన్ ను ఉత్తమ లైన్మెన్ గా ఎన్నిక చేసి అభినందించి ప్రశంసా పత్రం అందజేసిన ఒంగోలు ఎస్ఈ కట్ట వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా కాలేశా మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో తన సహచర ఉద్యోగులు, పట్టణ ప్రజల సహకారం మరువలేనిది అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ అధికారులు, సిబ్బంది కాలేశాను అభినందించారు

# మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్ ):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు బంగ్లా వద్ద 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా వందనం చేసి పామూరు మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు, మోపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మోరబోయిన గిద్దయ్య యాదవ్ లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, స్వాతంత్ర సమరయోధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ధారబోయిన రమణయ్య ను ప్రశంసించిన జిల్లాఎస్పీ, జిల్లా కలెక్టర్.



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఒంగోలు పోలీస్ గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న దార బోయిన రమణయ్య పోలీస్ పెరేడ్ లో పాల్గొని చురుకైన ప్రదర్శన ప్రదర్శించినందుకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీన్ అన్సరియా లు రమణయ్య కు గుడ్ సర్వీస్ప్రశంసా పత్రం అందజేసి, అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు మరియు సహచర పోలీస్ అధికారుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన పట్టణ ప్రజలకు రమణయ్య ధన్యవాదాలు తెలిపారు. గతంలో పలుదపాలు ఉత్తమ హెూంగార్డు అవార్డులు అందుకున్న రమణయ్య కు పట్టణ ప్రముఖులు, మిత్రులు అభినందనలు తెలిపారు

# నరవాడ శ్రీ వెంగమాంబ సన్నిధిలో ఆకుపాటి ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలంలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ నరవాడ వెంగమాంబ అమ్మవారి సన్నిధిలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన




ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆకుపాటికి మిత్రులకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకు పాటి మిత్రులు పాల్గొన్నారు

# ఎర్రగొండపాలెం టిడిపి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారి ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు గారు. కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం మండల టీడీపీ కూటమి నాయకులు...

## మదరసా - ఎ - మిస్తాహుల్ ఉలూమ్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):యర్రగొండపాలెం పట్టణంలోని మదరసా - ఎ - మిస్తాహుల్ ఉలూమ్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు.ముందుగా దేశ గేయాలను, పాడారు.ఈ కార్యక్రమం లో భాగంగా మౌలానా హిదాయతుల్లా జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మౌలానా హిదాయతుల్లా మాట్లాడుతూ జనవరి



26/1950న భారత రాజ్యాంగం దేశ వ్యాప్తంగా అమలు లోకి వచ్చిందని ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మౌలానా జుబేర్, మౌలానా మహమ్మద్ హుస్సేన్,హాఫిజ్ మహమ్మద్ హనీఫ్, ఉర్దూ టీచర్ గుల్షన్ బేగ్, జిల్లా జడ్పి కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబిర్ బాషా,ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, లతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు, మదరసా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు పొందిన దోర్నాల మండలం ఎంపీడీఓ నాసర్ రెడ్డి, సర్వేయర్ సురేష్



దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ త మీమ్ అన్సారియ మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా



ఉత్తమ అవార్డు పొందిన దోర్నాల మండలం ఎంపీడీవో నాసర్ రెడ్డి, జిల్లాలో నలుగురికి ఎంపీడీవో లకు ఉత్తమ అవార్డు రాగా దోర్నాల మండల ఎంపీడీవో నాసర్ రెడ్డికి, ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషకరమని, దోర్నాల మండల అధికారులు దోర్నాల మండల ప్రజలు ఎంపీడీవో నాసార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. అలాగే దోర్నాల మండల సర్వేయర్ గా పనిచేస్తున్న సురేష్ కి ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషకరమని దోర్నాల మండల సర్వేయర్స్, అలాగే దోర్నాల మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో బైరెడ్డి, దారపనేని ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఆదివారం ఇంద్ర కీలాద్రి పై వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి తీర్థప్రసాదాలు అందజేశారు.పావులూరి మోహన్, వారి కుమారుడు కనక దుర్గ అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి.



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్ ):కనిగిరి టౌన్ లోని ఎమ్మెస్సార్ కాలేజీలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం మరియు జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు విద్యార్థి దశ నుంచి అభివృద్ధి చెందాలని విద్యార్థులు మంచి ఆలోచనతో మంచి నడవడికతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఉపాధ్యాయులు కూడా విద్యార్థి భవిష్యత్తుకు తోడ్పడాలని ఉపాధ్యాయుని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## గంగా పాలెం ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం



ఎర్రగొండపాలెం మండల్ రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్): గంగా పాలెం గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు సచివాలయం సిబ్బంది ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించినారు జెండా ఆవిష్కరణకు టిడిపి నాయకు లు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డ్స్.




కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్ ): ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిభా పురస్కార్ అవార్డ్స్ ప్రధానం చేశారు. కనిగిరి మండలంలోని పాత పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోమూడో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకి ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ రావులపల్లి సుబ్బారావు చేతుల మీదుగా ప్రతిభా పురస్కార అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఇలాంటి ప్రతిభా పురస్కార అవార్డులుఎన్నో తీసుకోవాలని అనుకోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జడ్జ్ భరత్ చంద్ర




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్ ): స్థానిక యం హెచ్ ఆర్ యస్ స్కూల్ నందు ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి సివిల్ కోర్టు జడ్జ్ భరత్ చంద్ర జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అలాగే ప్రతి ఉపాధ్యాయుడు రాజ్యాంగంలోని అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని.. ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఆర్ యస్ స్కూల్ ప్రిన్సిపల్ హనుమంతరావు, డైరెక్టర్ వరుణ్ కుమార్, మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పిఎస్ తులసి ప్రభ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు చదలవాడ చంద్రశేఖర్ బెజవాడ వెంకటేశ్వర్లు స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ కంచర్ల వెంకటేశ్వర్లు మక్కెన కోటేశ్వరరావు ఉన్నం వెంకటసుబ్బయ్య పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ ఎం వేదవతి వైస్ చైర్మన్ బి కవిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను విచ్చేసిన ప్రముఖులు అందజేయడం జరిగింది. తదనంతరం జరిగిన వివిధ రకాల సాంస్కృతిక దేశ ప్రముఖుల వేషధారణ కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీమతి అరుణ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు శ్రీమతి సిహెచ్ రమాదేవి ఎస్.కె షమీమ్ జే వెంకటేశ్వర్లు వై ఎల్ శ్రీనివాసులు తదితరులు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు(శుభోదయం న్యూస్ ):జాతిపిత మహాత్మాగాంధీ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, చంద్రశేఖర్ ఆజాద్, బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి కనిగిరి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జిదద్దాల నారాయణ యాదవ్ వైసిపి నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున కనిగిరి మరియు రాష్ట్ర, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు..మనల్ని మనం పరిపాలించుకుంటూ ఎంతో పురోభివృద్ధిలోకి వెళుతున్నాం, బ్రిటీష్ పాలకుల నుంచి విముక్తి కోసం బానిస సంకెళ్ళు తెంచుకుని పరిపాలించుకోవాలని అనేక మంది పోరాటాలు చేశారు అన్నారు ల్..భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు.భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,జడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి,పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, మాజీ చైర్మన్ సాల్మన్ రాజు,మహిళా అధ్యక్షురాలు పులి శాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యల రావు, మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, యక్కంటి శ్రీనివాస రెడ్డి, గోపవరపు బోర్రారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామి రెడ్డి,వైసీపీ టి యు జిల్లా అధ్యక్షులు మితికల గురవయ్య, జిల్లా వాలంటీరి వింగ్ అధ్యక్షులు నాయబ్ రసూల్, కౌన్సిల్లర్లు దాసరి మురళి,ఎర్రబల్లి దేవరాజు, పులి శ్రీనివాసరెడ్డి, దేవకీ రాజీవ్,శ్రీరామ్ సతీష్,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మున్సిపల్ విభాగం అధ్యక్షులు చిరుప గోవర్ధన్ రెడ్డి,యూత్ అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు టి వెంకటేశ్వర రావు, ఐటీ విభాగం అధ్యక్షులు లింగాలదిన్నె నరసింహ రెడ్డి, ఆర్టిఐ వింగ్ అధ్యక్షులు తూము కృష్ణా రెడ్డి, ఇంటెలెక్షువల్ ఫోరమ్ అధ్యక్షులు పరిమి వెంకటరావు,స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు సంగటి మహేంద్రరెడ్డి, శీలం సుదర్శన్, పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, ఆవుల భాస్కర్ రెడ్డి,మూలే గోపాల్ రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులు దాదిరెడ్డి మాలకొండరెడ్డి, రైతు విభాగం అధ్యక్షులుపోలక సిద్ధారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడూరి అనిల్,బైరెడ్డి తిరుపతి రెడ్డి,మూలే రాజశేఖర్ రెడ్డి,బూతుకమిటీ అధ్యక్షులు కస్తాల బాలాజీ, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, గుంటక రమణారెడ్డి,అంగనవాడి విభాగం అధ్యక్షులు నాగమణి, సర్పంచ్ బొట్లా చిరంజీవి,సర్పంచ్ ముద్దా బాబు,పరుచూరి రమేష్,శ్యామల సాంబిరెడ్డి, తమ్మినేని ఉమా శంకర్ రెడ్డి, గంజి రవీంద్ర రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, కలికాయి నారాయణ,పులిమి ఆదినారాయణ,మాదాల సుబ్బారావు,కంటూ కేశవ, నాగోతూ శ్రీకాంత్ చౌదరి, పిసిపల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ అత్యాల ఇసాక్,మహిళా నాయకులు లక్ష్మీ మోహన్, భారతి, నాగూర్ బీ, దుర్గమ్మ,సుస్మిత తదితరులు పాల్గొన్నారు..

## పామూరు లో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు పండుగల నిర్వహించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు




ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్ ):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పెద్ద పండుగల ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ కార్యాలయంగ్రామపంచాయతీ కార్యాలయము నందు గ్రామపంచాయతీ కార్యదర్శి జివి అరవింద రెడ్డి అధ్యక్షతన పామూరు పట్టణ టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య ల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, స్వాతంత్ర సమరయోధుల పట్ల అవగాహన కలిగి,



వారి జీవన విధానాన్ని, వారి సద్గుణాలను అనుసరించి మన నడవడికను మార్చుకోవాలని వారు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంపామూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ గంగసాని లక్ష్మీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల నందు కూటమి నాయకులు, అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు బుక్స్, పెన్స్, చాక్లెట్స్ పంచిపెట్టారు

## లోటస్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):-76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, స్థానిక లోటస్ హైస్కూల్ ప్రాంగణంలో కరస్పాండెంట్ నక్కా శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి శ్రీమతి జయమణి, మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు పొంతగాని వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన లోటస్ హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అర్రిబోయిన రాంబాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కోటపాటి నారాయణ, హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, అంకిపల్లి బంగారుబాబులను శాలువాతో సత్కరించారు. జాతీయత భావం ఉట్టిపడేలా విద్యార్థుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కనియంపాడు లో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్ ):వరికుంటపాడు మండలం కనియంపాడు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో టిడిపి యువ నాయకులు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, స్వాతంత్ర సమరయోధుల పట్ల అవగాహన కలిగి, వారి జీవన విధానాన్ని, వారి దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు